Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:56 | శుక్రవారం | జులై 04, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No.56 | Friday | 04 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# అయ్యా మురళీ గౌడ్ గారు మీకు ముడుపులే ముఖ్యమా...?



**ముడుపులన్నవి లేదంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు...**
**పిర్యాదు చేసినా పట్టించు కునే నాధుడు ఉండడా..**
**పిర్యాదు ఐడి ఇచ్చింది ఎందుకోసమో...**
**ఐడి చూసుకుని అన్ని సరేలే అనుకోవాలా ..**
**టిపిఓ అంటే జరిగే తప్పులపై చర్యలు తీసుకోరా...**
**ఎన్ని తప్పులంటే అన్ని తాయిలాలు వస్తాయని...?**
**కార్పొరేషన్ ఉండేదెందుకు...ఈ కట్టడాలకు కాగితాలిచ్చేందుకు...**
**అక్రమాలకు అడ్డుకట్ట వేయలేని అధికారులు ఉన్నా ఒకటేనా...**
**వారి అక్రమాలు తీస్తే వీరి అక్రమాలు బైటికీ వస్తాయని భయమా...?**
**సిటీ ప్లానర్ కు ఈ చిత్ర విచిత్రాలు పట్టవా...**
**కమిషనర్ గారు మీ కార్పొరేషన్ ను కాపడలేరా...**
**మీకు కూడా అవినీతి కంపు అంట కడుతున్నారే...**
**కార్పొరేటరుంటే అక్రమ కట్టడాలకు అండగా ఉంటారనే అనుకోవాలా...?**
**సుజనా గారు ఏమిటండి ఈ చిత్ర,విచిత్రాలు...**
**కూటమి ప్రభుత్వం ఉన్నా కార్పొరేటర్ హవా నేనా**
**మీకు కూడా కట్టడిచేయక పోతే కార్పొరేషన్ నష్టం రాదా...**
**43 వ డివిజన్ అక్రమ కట్టడాలను అడ్డుకునే వారెవరూ లేరా..**

(రామమోహన్ రెడ్డి)

అక్రమం... అక్రమం...అంతా సక్రమమే ఇది బెజవాడ కార్పొరేషన్ పరిధిలోని భవానిపురం 43 వ డివిజన్ లో జరుగుతున్న తీరు. ఏ నిర్మాణం చేపట్టిన కార్పొరేషన్ అనుమతులు అంతంత మాత్రమే. కట్టడాలకు అనుమతులు ఇవ్వాల్సిందే అయితే ఆ కట్టడం సక్రమమా అక్రమమా అన్నది సంబంధిత అధికారులు పూర్తిగా పర్యవేక్షించి నిర్ధారణ చేయాలి.అందుకే ప్లానింగ్ సెక్రటరీ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్, టౌన్ ప్లానింగ్ ,అసిస్టెంట్, డిప్యూటీ, చీఫ్ సిటీ ప్లానర్ ఇలా ఒక వ్యవస్థ ఉంది.వీరందరికి ప్రజల కష్టం తో చెల్లిస్తున్న పన్నుల రూపం నుండి జీతాలు చెల్లిస్తూ అదే ప్రజలకు ఉపయోగపడే పనులు చేసేందుకు ప్రభుత్వం ఒక బాధ్యత అప్పహించింది.కానీ ఇక్కడ అదేమీ లేదన్నట్లుగా అదే ప్రజల నుండి లంచాల కోసం లాలూచీ పనులు చేస్తూ తమ కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారు.ప్రజలకు జవాబు దారితనం కోసం ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరే టర్ లు ఎక్కడ ఏ కట్టడం జరిగింది. ఎన్ని కట్టలు తమ జేబుల్లోకి వచ్చాయని చూసుకోవడం తప్ప ఎదయితే హోదా ఉందొ ఆ హోదా కు తగ్గట్లుగా హుందాగా ఉందామనే ఆలోచన అసలు ఉండదు ఈ కార్పొరేటర్ లకి.ముఖ్యంగా 43 డివిజన్ ఎప్పుడు కూడా అవినీతి ఆరోపణలకు నిలయంగా మరిందనేది జగమెరిగిన సత్యం.43 డివిజన్ పోలేరమ్మ గుడి దగ్గర ఇంటి నెంబర్ 76-17-8ఇంటి ప్రక్కన ఓ నిర్మాణం తీరు అందరిని ఆచ్చర్యపరుస్తుంది. ప్లాన్ ఒకటి నిర్మాణం తీరు ఒకటి.ఇదెలా అంటే అంతా బిల్డింగ్ ఇన్స్పెక్టర్, ప్లానింగ్ సెక్రటరీ ఆశీస్సులు అంటూ నిర్మాణ దారుడు గగ్గోలు. ఇదేమిటయ్యా అని అధికారులను అడిగితే సమాధానం దాటవేత ధోరణి. ఈ నిర్మాణం అక్రమమా సక్రమమా అని పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు బుట్టదాఖలు.ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ కి ఆదాయం వచ్చేది ఎలా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇన్ని జరుగుతుంటే ఏసీపీ, డీసీపీ లు చీఫ్ సిటీ ప్లానర్ లు ఏమి చేస్తున్నారని అనుకుంటే అందుకుసమాధానం దొరకని పరిస్థితి. ఇక కమిషనర్ వరకు ఈ అక్రమ కట్టడాల విషయాలు వెళ్లాయా అంటే ఆయన్ని కూడా బధనాం చేయడానికి కూడా వెనుకా డని పరిస్థితి ఏర్పడింది. పోనీలే స్థానిక ఎమ్మెల్యే అయిన కార్పొరేషన్ కు గండి పడకుం డా చూస్తారని అనుకుంటే ఆయన్ని కూడా మభ్యపెట్టే ధోరణి లో వాటాలు కూడా ఉన్నాయంటూ వీరి అవినీతిని అంట కట్టే ప్రయత్నం చేస్తున్నారు ఈ కింది స్థాయి అధికారులు. ఇవన్నీ పోతే కూటమి ప్రభుత్వం ఉన్నా కార్పొరేటర్ హవ్వా కొనసాగడం కొసమెరుపు.ఇన్ని రకాలుగా పాలన ఉన్న నేపథ్యంలో ఈ అక్రమ కట్టడాలతో అప్పనంగా వచ్చే సొమ్మును ఎవరైనా సొమ్ము చేసుకోవడం సాధారణమే. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కార్పొరేషన్ ని బాగు చేసే వారు ఇక లేరన్న మీమాంసకు అక్కడి ప్రజలు వచ్చేసారన్నది సమాచారం.




## కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా

2

వైద్యారోగ్య రంగంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్
గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజినెర్వ్ సెంటర్
రోగుల వ్యక్తిగత వివరాలను డిజిటల్ గా నిర్వహించేలా డిజి నెర్వ్ కేంద్రం
కుప్పం ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు పీ4పై విమర్శలా?



**సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ4**
**బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు**
**మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం.. రైతులకు మాపై నమ్మకం ఉంది**
**కుప్పంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

## కేంద్ర ఎన్నికల సంఘంతో వైయస్ఆర్‌సీపీ నేతల భేటీ

- ఈవీఎంల పనితీరుపై గతంలో ఫిర్యాదులు
- పార్టీ నేతల సందేహాలకు వివరణ ఇచ్చిన ఈసీ
- ఓటర్ల సంఖ్యలో భారీ పెరుగుదలపై పరిశీలనకు ఈసీ అంగీకారం
- బీహార్ తరహాలో ఏపీలో స్పెషల్ ఇంటెన్సిపై రివిజన్‌కు ఓకే
- భవిష్యత్తులో బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరపాలని కోరాం వైయస్ఆర్‌సీపీ పార్లమెంటరీ నేత వైవి సుబ్బారెడ్డి




ఢిల్లీ:ఢిల్లీలోని కేంద్ర ఎన్నికలసంఘం ప్రధాన కార్యాలయంలో గురువారం ఎన్నికల కమిషన్ అధికారులతో గురువారం వైయస్ఆర్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవి సుబ్బారెడ్డి, లోక్‌సభ పక్షనేత పెద్దిరెడ్డి వెంకట మిధున్‌రెడ్డి, మాజీ ఎంపీ బెల్లాన్న చంద్రశేఖర్‌లు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో గత ఎన్నికల్లో ఈవీఎంల పనితీరు, ఓటర్ల సంఖ్యలో భారీ పెరుగుదల, ఈవీ ఎంల బ్యాటరీ చార్జింగ్, వీవీప్యాట్ లెక్కింపు తదితర అంశాలపై వైయస్ఆర్‌సీపీ వ్యక్తం చేసిన అభ్యంతరాలపై ఎన్నికల కమిషన్ అధికారులు వివరణ ఇచ్చారు.

మిగతా 2లో


# బెజవాడ బేబీ బాగోతం బట్టబయలు అవుతుందా...?

**చేష్టలు చూశాక చావు బ్రతకులో కొట్టుమిట్టాడాల్సిందే..**
**కారు కోసం ఒకడు..షికారు కోసం ఒకడు..చిత్రాల కోసం ఇంకొకడు..**
**మామిడి తోటలోని ఇంటిలో మాయ వేషాలు..**
**అవర్ ప్యాలస్,లోటస్,స్వర్ణ ప్యాలస్ బాపట్ల బీచ్ ఇలా..**
**తల్లే దగ్గరుండి తల దిండు అందిస్తుంటే...**
**అసలు మొగుడికి అనుమానం రాకుండా..**
**అసలైన అల్లుడికి అత్తగారే అబద్ధపు కూతలు కూస్తూ..**
**కొత్త అల్లుళ్ల కోసం కూతుర్ని ప్రోత్సహిస్తుంటే...**
**కాసుల కోసం కన్న కూతురి కాపురాన్ని కూల్చిన కసాయి తల్లి...**
**క్వార్టర్ కోసం కట్టుకున్న భార్య, కూతురుకి కాపలాగా ఉండే ఓ తండ్రి...**
**కామం, కాసుల కోసం ఎన్ని కంఠాలను కోయడానికయిన వెనుకాడకుండా ...**
**ఓ కోయిల ఇంకెన్ని కొత్త అవతారాలెత్తుతావే..**

**ఇదొక అంతుచిక్కని కథ**

"అర్థాతురాణాం న గురుర్న బంధుః, కామాతురాణాం న భయం న లజ్జా, విద్యాతురాణాం న సుఖం న నిద్రా, క్షుధాతురాణాం న రుచిర్న పక్వం", దీని భావం "ధనాశాపరులకు గురువు, బంధువుల పట్టింపు ఉండదు, కామంతో ఉన్నవారికి భయం, సిగ్గు ఉండవు, విద్యను అభ్యసించేవారికి సుఖం, నిద్ర ఉండవు, ఆకలితో ఉన్నవారికి రుచి, ఆనందం ఉండవు. కామాతురాణాం న భయమ్ న లజ్జ...శరీరాన్ని కోరిక దహించి వేస్తుంటే మనిషి ఉచ్ఛనీచాలు చూడరు.వావివరుసలు పట్టించుకోరు సిగ్గు, భయం, గౌరవమర్యాదలు ఇవేవీ వారు లెక్కించరు. వారి లక్ష్యం ...కోరుకున్న ది మాత్రమే! అది పొందడం కోసం ఎంతకయినా తెగిస్తారు. పొట్టకూటి కోసం పరుల పంచన చేరే పడతి తన శీలసంరక్షణ కొరకు ఎన్ని పాట్లు పడాలో ఆ భగవంతుడికే ఎరుక!

మిగతా 2లో




# బేబీ లోన బేబీ ఏదో చేస్తుంది..

**బేబీ ఈ రూప బనియన్, డ్రాయర్ బైట పడ్డాయి...**
**ఓ బేబీ నా బండి అపుతున్నారు...**
**బేబీ ..ఓ బేబీ భవానీ ద్వీపంలో బలే బాగుంది..**
**బేబి ...ఓ బేబి భవాని ద్వీపంలో ఫోన్ పోయింది..**
**బేబి.. ఓ బేబి భవానిపురం ఐరన్ యార్డ్ వైపు ఉన్నా...**
**బేబి...ఓ బేబీ సీతానగరం గట్టుపై ఉన్నాము...**
**బేబి.. ఓ బేబి టిల్లు ఉన్నాడు రావా...**
**బేబి...ఓ బేబీ గన్ తేలేదా..**
**బేబి... ఓ బేబి బస్టాండ్ లో బ్యాగ్ పోయింది...**
**బేబి.. ఓ బేబి మా దాడికి బండి లేదుగా...**

సమగ్ర కథనం.. వచ్చే సంచికలో..

**బేబి....ఓ బేబి ఇద్దరూ భార్యలు... నలుగురు పిల్లలు గా ..**
**బేబి.. ఓ బేబి ..నీవే నా ప్రపంచం...**
**బేబి... ఓ బేబి నీవే అనుమానిస్తున్నావా...**
**బేబే నాప్రాణం.. బేబే నా సర్వస్వం...**
**బేబి పేరుతో ఎన్ని జీవితాలు బుగ్గిపాలో..**
**రంగురాల్లోడిని రంగుల్లోకి దింపి రోడ్డున పడేస్తే..**
**రాగాల కోసం వచ్చి అనురాగాలలో పడి అల్లడిపోతుంటే...**
**అన్నిటికీ అండగా దండగా ఆ టిల్లు ఉంటే...**
**కొందరేముంది అందరి బ్రతుకులు అల్లరి పాలు కావా...**
**ఎవరీ బేబీ..ఇంకెంత మంది బ్రతుకులు బజారు పాలు చేస్తుంది...**

ప్రజాభూమి

### భారత్‌లో 2,500 పార్టీలు ...ప్రధాని మోదీ చెప్పగానే ఆశ్చర్యపోయిన ఘనా ఎంపీలు

ఘనా:"భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది.

# సంపాదకీయం

## వల్లభనేని వంశీ..వాట్ నెక్ట్స్!?

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నేత నారా లోకేశ్ మెయిన్ టార్గెట్ లో ఒకరైన వంశీ బుధవారం బెయిలు పై జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ రోజులు జైలులో ఉన్న ఏకైక నాయకుడు వల్లభనేని వంశీ. గత ఫిబ్రవరిలో కిడ్నాప్ కేసులో వంశీని అరెస్టుచేసి ఆ తర్వాత 11 కేసుల్లో ఆయనపై పీటీ వారంట్లు దాఖలు చేశారు. అలా దాదాపు 139 రోజులు



వంశీ జైలు జీవితం గడిపారు. ఎట్టకేలకు ఆయన చేసిన న్యాయపోరాటం ఫలించి బుధవారం బెయిలుపై విడుదలయ్యారు. అయితే జైలు నుంచి విడుదలైన వంశీ సైలెంటుగా ఇంటికి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఆయనను కలిసేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు వంశీ నివాసానికి వెళ్లగా వారితో కొద్దిసేపు మాట్లాడి మళ్లీ ఇంటి లోపలకు వెళ్లిపోయారు. నాలుగు నెలలు జైలులో ఉండటం, ఆరోగ్యం క్షీణించ డంతో వంశీ బాగా నీరసించిపోయినట్లు కనిపిస్తున్నారు. అయితే ఆయన ఇలా మౌనంగా ఎన్నాళ్లు ఉంటారనే ప్రశ్న తలెత్తుతోంది. ఫైర్ బ్రాండ్ నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న వంశీ.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటానని తన సన్నిహిత వర్గాలతో చెప్పినట్లు గతంలో ప్రచారం జరిగింది. గత ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబంపై దారుణ వ్యాఖ్యలతో వంశీ అప్రతిష్ఠ మూటగట్టుకున్నారు. ఆయనను జైలుకు పంపడానికి ప్రధాన కారణం నాటి వ్యాఖ్యలే అయినా, వంశీపై వేర్వేరు కేసులు నమోదు చేశారు. 2023 ఫిబ్రవరిలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి, ఆ తర్వాత ఆ కేసును రాజీ చేసుకునే క్రమం లో ఫిర్యాదుదారు సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారంటూ ప్రభుత్వం అభియో గాలు మోపింది. ఈ కేసులోనే అరెస్టుచేసి ఆ తర్వాత వరుస కేసులతో బెంబేలెత్తించింది. అయితే ఈ పరిణామాలను ముందుగానే ఊహించిన వంశీ గత ఏడాది ఎన్నికలు అయిన అనంతరం రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పేవారని అంటున్నారు. అయితే ఇప్పుడు పరిస్థితుల నుంచి ఆయన తప్పించుకునే అవకాశం లేకపోవడంతో తప్పనిసరిగా రాజకీయాల్లో కొనసాగాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఆయన యథావిధిగా మళ్లీ తన దూకుడును కొనసాగిస్తారా? లేక సైలెంటుగా పావులు కదుపుతూ రాజకీయంగా బలం పెంచుకునేలా ప్రయత్నిస్తారా? అన్నది అందరిలో ఆసక్తి పెంచుతోంది. అరెస్టు తర్వాత వైసీపీ అనుకూల వర్గాల్లో వంశీపై సానుభూతి వ్యక్తమవుతోంది. అయితే ఆయన అరెస్టు, ఆ తర్వాత విడుదలైన సమయంలో ప్రజల నుంచి ఎటువంటి అనుకూల, వ్యతిరేక భావనలు వ్యక్తం కాలేదన్న విషయాన్ని పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. దీంతో సమయం చూసుకుని ఆయన క్షేత్ర స్థాయి రాజకీయాలను మొదలు పెట్టాలని సన్నిహితులు సూచిస్తున్నట్లు సమాచారం. దాదాపు 15 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న వంశీకి గన్నవరంలో భారీగా అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఆయన సొంత సామాజికవర్గంలో చాలా మంది అనుకూ లంగా వ్యవహరించేవారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబుతో విభే దాల వల్ల వీరిలో చాలా మంది దూరమైనట్లు చెబుతున్నారు. అయితే వం శీ అరెస్టు తర్వాత ఇటువంటి వారు కూడా ఇప్పుడు సానుభూతి చూపు తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా గన్నవరంలో ఎమ్మెల్యేతో పొసగక గతంలో వంశీతో కలిసి పనిచేసిన వారు కూడా ఇప్పుడు వైఖరి మార్చుకుంటున్నారని అంటున్నారు. అయితే వంశీ నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే ఢీకొట్టడంతో ఆయన సామాజికవర్గం బహిరంగంగా మద్దతు ఇస్తుందా? లేదా? అన్న సంశయం కొనసాగుతోందని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో తాను తెరవెనుక ఉండి భార్య పంకజశ్రీని రాజకీయంగా యాక్టివ్ చేయాలని వంశీ ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. దీనివల్ల తన సామాజికవర్గం కూడా కలిసివచ్చే అవకాశం ఉందని, గతంలో తాను చేసిన వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి కూడా మళ్లుతుందని ఆయన వ్యూహంగా చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికల్లో ఓటమి తర్వాత తనను వదిలేస్తే అమెరికా వెళ్లి వ్యాపారం చేసుకొందామని వంశీ భావించారని, ఈ విషయాన్ని అప్పట్లోనే టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి కూడా తీసుకువెళ్లారని అంటున్నారు. అయితే వంశీని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని ప్రభుత్వం నుంచి సంకేతాలు రావడంతో ఆయన అమెరికా వెళ్లేందుకు ఈబీ-5 (EB-5) వీసా పొందాలని భావించిన్నట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అమెరికాలో పెట్టుబడులు పెట్టేవారికి ఈబీ-5 వీసా మంజూరు చేస్తారు. ఈ వీసా వచ్చిన వారు గ్రీన్ కార్డు పొందవచ్చు. దీని కోసం వంశీ సుమారు రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ వీసా ప్రక్రియ ఆలస్యం కావడం, వంశీ అరెస్టు కావడం జరిగిపోయింది. ఇప్పుడు ఆయన అమెరికా వెళ్లేందుకు న్యాయపరమైన చిక్కులు ఉండటంతో ఇక్కడ మనుగడ సాగించాలంటే తప్పనిసరిగా రాజకీయాల్లో కొనసాగాల్సిన పరిస్థితి నెలకుందని అంటున్నారు. దీంతో సినీ నటుడు పోసాని మాదిరిగా రాజకీయ అస్త్ర సన్యాసం చేయకుండా, తన భార్య ద్వారా రాజకీయాల్లో పునఃవైభవం సాధించేలా వంశీ వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.

# బెజవాడ బేబీ బాగోతం బట్టబయలు అవుతుందా...?

మొదటిపేజీ తరువాయి

.....కాస్త రాజీపడితే పోలా! శీలమేమిటి! అదెట్లా ఉంటుంది! అని అనుకునేవారికి ఫరవాలేదు! కానీ తన భర్తను మనసా,వాచా,కర్మణా మోసం చేయరాదు అని దృఢసంకల్పంతో ఉన్న స్త్రీ కి మాత్రం అది ప్రత్యక్ష నరకమే! శరీర ఆకృతిని బట్టి పద్మిని, చిత్రిణి, శంకిణి, హస్తిణి అను స్త్రీ జాతులను కళ్యాణమల్లుడు అద్భుతంగా వర్ణించాడు ఇవన్నీ వేదాలలో చెప్పబడినవి.త్రేతాయుగం,ద్వాపరయుగం,కృత యుగం నుండే వివాహేతర సంబంధాలు ఉండేవి.ఆనాడు ఇంత పరిజ్ఞానం లేదు కాబట్టి అంతగా ప్రాచుర్యం లోకి వచ్చేవి కావు.కానీ నేడు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఎక్కడ జరిగిన జన బాహుళ్యంలోకి వచ్చేస్తున్నాయి. ఇక్కడ ప్రధాన అంశమేమిటంటే.. బెజవాడ బేబీ తీరు ఎవరీ బెజవాడ బేబీ అనుకుంటూ ఉండచ్చు.ఈ బెజవాడ బేబీ ఆ రంగంలో అందరికి సుపరిచుతురాలె. అందరిలో కొందరిని దరిచేర్చుకుని వారి దాహాన్ని తీర్చినదే. ప్రస్తుతం తీరుస్తూ ఉన్నదని అనుకుంటూ ఉన్నారు కొందరు.అదెంత వరకు నిజమే ఆలోగుట్టు పెరుమాళ్ళ కెఱుక. అయితే ప్రధానమైన విషయం ఏమిటంటే ఈ బెజవాడ బేబీ దేనికోసం ఇలా చేస్తుందనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోతుంది.

డబ్బు కావాలా అంటే డబ్బు కోసం అనేక మార్గాలు ఉన్నాయి.కాకి బంగారం వేసుకుని లోన ఉన్న వాడి కంపును అలా ఉంచుకోని వాడి కొంపను గుల్ల చేసుకుంటూ ఈ కొంపలో బడి ఇల్లు కావాలా,కారు కావాలా అంటూ కాపలా కుక్కలా పచ్చనోట్ల కట్టలున్న బ్యాగ్ ను మరీ చేతికిచ్చి అల్లారు ముద్దుగా ప్రేమికులకంటె ఎక్కువ ఎగిరిపోతే ఎంత బాగుంటుందని వయస్సుతో సంబంధం లేకుండా బేబీ వయ్యారాల వడిలో వాలిపోయి తులిపోయేవాడు. కానీ ఆ రాళ్లలో రంగు రుచి లేదని తెలిసిందో ఏమో కాకిబంగారంను కాలితో తన్ని వేసింది. వాడేమో నేనే తన్ని తరిమివేసా అని అందరికి చెప్పుకు తిరుగుతూ కారులో జరిగిన జరగని కామ కళాపాలను కావ్ కావ్ మంటూ కాకిలా అరుస్తూ లోన విలపిస్తూ తనని కాదన్నదని చివరకి విషం త్రాగి తన తనువు చాలించేందుకు కూడా సిద్ధపడినట్లు వాట్సప్ లో పంపినా ఈ బేబీకి ఇలాంటి వి కొత్తకాదు కాబట్టి కిమ్మని అనకుండా తన చీకటి కలల కోసం అందరిని చీకటిపాలు చేయడమే పనిగా పెట్టుకుంది. ఇలా జరుగుతున్న నేపథ్యంలో ఒక నాడు జరిగిన విషాద సంఘటన గురించి బైటికి రాలేనంటూ విషపు గుళికలను మన చెంత ఉంచుకుని ఆ విషాదం చాటున ఎన్నో మరెన్నో చిత్ర విచిత్ర మైన వేషాలు వేస్తూ.. "కళ్ళు మూసి తెరిచే లోపే గుండెలోకే చేరావేతనివి తీరా చూద్దామంటే పారిపోతావేరాతిరంతా కలలోకొచ్చి తీపి కబురులు చెబుతావే తెల్లవారే ఎదురైవస్తే జారుకుంటావేఊరించకే ఊరించకే ఆ కొంటె చూపుతోటి నన్ను చంపకేకవ్వించకే కవ్వించకే నీ నవ్వు తోటి మాయ చెయ్యకులే చెలికాడకళ్ళు మూసి తెరిచే లోపే గుండెలోకే చేరావేతనివి తీరా చూద్దామంటే పారిపోతావే"అంటూ వలపుల మాటలు చెప్పడం మొదలు పెట్టింది.ఇలా చీకటి బ్రతుకని తెలియక చితికి చేరిన వాడి చితి ఆరాక ముందే చిలిపి ప్రియుడితో చెట్టా పట్టాలేసుకుని "హే పట్టు చీరనే గట్టుకున్నా గట్టుకున్నుల్లో గట్టుకున్నాటిక్కి బొట్టె వెట్టుకున్నా వెట్టుకున్నుల్లో వెట్టుకున్నానీ బుల్లెట్టు బండెక్కి వచ్చేత్తా పదుగ్గు దుగ్గు దుగ్గు దుగ్గు దుగ్గని అందాల దునియానే సూపిత్త పచిక్కు చిక్కు చిక్కు చిక్కుబుక్కనినే అవ్వసాతు ఆడపిల్లనయ్యో పిల్లనయ్యో ఆడపిల్లనయ్యోమా నాన్న గుండెల్లోన ప్రేమనయ్యో ప్రేమనయ్యో నేను ప్రేమనయ్యోఏడూ గడపల్లో ఒక్కడన్నీరయ్యో దన్నీరయ్యో ఒక్కడన్నీరయ్యో"అంటూ పుండు పుట్టిన వాడితో ప్రేమాయణం సాగించింది.ఈ ప్రేమికులు వరుసలు చూస్తే వీధి కుక్కలు చాలా మెలేమో అనిపిస్తాయి.ఈ బేబీ చేతిలో చితికి పోయిన వాడు రంగురాళ్ల లోడికి కొడుకు లాంటి వాడు,పుండు పుట్టిన వాడు బావ అపుడు ఈ బేబీ ఒకడికి కోడలు ఒకడికి చెల్లి.

కానీ ఇద్దరూ ఈ బేబీతో "జలకాలాటలలో కలకల పాటలలోయేమి హాయిలే హలా... అహ యేమి హాయిలే హలాజలకాలాటలలో కలకల పాటలలోయేమి హాయిలే హలా... అహ యేమి హాయిలే హలాల ల లా ల లా..లలలా లాల లా లా లలా"అంటూ సరసలాటలలో మునిగి తేలిపోయారు.మరి వీరి పవిత్రమైన అక్రమ బంధానికి ఏ పేరు పెట్టాలో ఆ అపివి త్రులకే తెలియాలి. ఇలా సాగుతున్న ప్రయాణంలో పుండుపుట్టిన వాడికి తీరని కోరిక,చెరగని అనుమానం పుట్టి చివరికి పూట పూటకి అన్నం పెట్టి ఎంతో పవిత్రంగా చూసుకున్న ఓ పడతిని కాదని అన్నం పెట్టిన ఆడదాన్ని పొట్టకొట్టాలనే సిగపట్లు పట్టేలా చేసి పరువు తక్కువ పనికి పాల్పడి చివరికి బేబీతో రహస్య మిత్రుడు గా ఉంటూ ఉండగా ఈ బేబీ కొత్త అవతారమెత్తి అబద్ధాల కథలు అల్లడం మొదలు పెట్టింది. అలా అల్లిన కథలో ఒక కొత్త అల్లుడిని పరిచయం చేసింది అమ్మకు ఈ బేబీ.అయితే తల్లే సొంత అల్లుడికి సాకులు చెబుతూ కొత్త అల్లుడితో కూతురు కామ కళాపాలకు కాపలాగా ఉంటూ కంటికి రెప్పలా కూతురి కామ క్రీడలను ప్రోత్సహించింది.ఆ తల్లి లాంటి ది ఈ భూమిమీద ఇక ఉండదేమో అనిపిస్తుంది.గాడి తప్పిన కూతురి కుటుంబాన్ని కాపాడాల్సిన కన్న తల్లే కూతురి కామ క్రీడలకు అండగా ఉండి మొగుడుని ముండగా చేసి తన కూతురు కామం ,వ్యామోహం, కలల కోసం ఎన్ని కాపురాలు పోయిన ఫర్వాలేదని దగ్గరుండి షికార్లకు పంపిస్తున్న ఇలాంరి కంత్రి తల్లిని ఏ కఠిన శిక్ష వేసిన సరిపోదన్నది అక్షర సత్యమని చెప్పాలి. ఇవన్నీ కళ్ళముందు జరుగుతున్న క్వార్టర్ వేసుకుని కూని రాగాలు తీస్తూ కట్టుకున్న పెళ్ళాం,కన్న కూతురి లీలలు చూస్తూ కునుకు తీస్తున్న ఆ కన్న తండ్రీ లాంటి వాడు ఈ లోకం లో అరుదుగా ఉంటారని అనుకోవాలి. తమ కూతురే కంత్రిదని తెలిసి కూడా కూతురి కాపురంలో నిప్పులు పోసి బంగారం లాంటి బుడ్డ పిల్లల్కి అసలు తండ్రి ఉన్నా కొత్తగా ఎందరు తండ్రులో తెలియని విదంగా చేస్తూ ఈ తల్లి కూతుళ్ళ కథలు పురాణాల్లో కూడా లేవేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కథలో ఇంకా చాలా వివరాలు ఒక్కొక్కటిగా బైటికి వస్తుంటే వీరిది ఆడ జన్మ నేనా అన్న సందేహం కలుగుతోంది...

మిగిలిన భాగం..వచ్చే సంచికలో...

# కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా

ప్రజాభూమిప్రతినిధి,చిత్తూరు జిల్లా, కుప్పం : రోగుల వైద్య రికార్డులను అస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్ తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్ గా చంద్రబాబు సంభాషించారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్ తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్ తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానం చేయాలి." అని సీఎం అన్నారు.టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండిఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. బడ్జెట్లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల వ్యయం అవుతోందని టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీ యంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మోనిటరింగ్ లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.దశలవారీగా రాష్ట్రంలో డిజినెర్వ్ సెంటర్ సేవలుకుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజినెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానం అయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల నుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి- 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి ప్రణాళిక రూపొందించారు

# కేంద్ర ఎన్నికల సంఘంతో వైయస్‌ఆర్‌సీపీ నేతల భేటీ

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశం అనంతరం ఎంపీ మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి బెల్లాన్న చంద్రశేఖర్‌లతో కలిసి వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఈవీఎంలకు సంబంధించిన టెక్నికల్ అంశాలు, కొన్ని పోలింగ్ బూత్‌ల్లో చోటుచేసుకున్న అసంబద్ధ విషయాలను ఎన్నికల సంఘంకు గతంలో ఫిర్యాదు చేశాం. వీటిపై మా సందేహాలకు వివరణ ఇచ్చేందుకు ఎన్నికల సంఘం సమావేశం ఏర్పాటు చేసి, ఆహ్వానించింది. ఈ మేరకు సమావేశంలో ఓటర్ లిస్టు పెరుగుదల, ఈవీఎం టెక్నికాలిటీస్, పోలింగ్ సరళి తదితరం శాలపై చర్చలు జరిగాయి. ఏపీలోని కొన్ని నియోజకవర్గంలో ఈవీఎంల ఓట్లకు , వివి ప్యాట్ లతో పోల్చి చూడాలని కోరినా ఎన్నికల సంఘం స్పందించలేదు. నిబంధనల ప్రకారం డబ్బులు కట్టినా కూడా మ్యాచింగ్ చేయడానికి కౌంటింగ్ చేయడం లేదనే విషయంపై ఎన్నికల అధికారులను ప్రశ్నించాం. అలాగే ఈవీఎంలలో బ్యాటరీల పైన కూడా సందేహాలు ఉన్నాయి. పోలింగ్ పూర్తయ్యే సరికి బ్యారీల్లో 80 శాత చార్జింగ్ ఉంటే, నలబై రోజుల తరువాత కౌంటింగ్ సమయానికి దాదాపు 98 శాతం చార్జింగ్ ఉన్నట్లు గుర్తించాం. దీనిపైన కూడా విచారణ జరగాలని కోరాం. ఏపీలో సాయంత్రం 6 గంటల తర్వాత ఎక్కువ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 కోట్ల ఓట్లలో దాదాపు 51 లక్షల ఓట్లు చివరి గంటలో పోలవ్వడం అనేక సందేహాలకు తావిస్తోంది. దీనిపై విచారణ జరపాలని కోరాం. అయితే ఎన్నికల సంఘం అధికారులు మాత్రం వివి ప్యాట్ ల కంపారిజన్ చేయడం కుదరదని తెగేసి చెప్పారు. బ్యాటరీ చార్జింగ్ విషయంలో అవి రీచార్జ్‌బుల్ బ్యాటరీలు కావడం వల్ల చార్జింగ్ పెరగడం, తగ్గడం అంటూ జరగదని ఎన్నికల సంఘం అధికారులు వివరణ ఇచ్చారు. ఆరు తరువాత పోలింగ్ జరిగిన చోట్ల, ఎక్కువ శాతం పోలింగ్ నమోదైన ఘటనలపై డేటా తెప్పించుకుని పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే కొన్ని నియోజకవర్గాల్లో ఓట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాయచోటి నియోజకవర్గంను ఉదాహరణగా చూపించడం జరిగింది. దీనికి ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించింది. ఈ నియోజకవర్గం నుంచి డెటా తెప్పించుకుని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఓటర్ల పెంపుదలపై బీహార్ తరహాలో ఏపీలో కూడా స్పెషల్ ఇంటెన్సిపై రివిజన్ చేయాలని కోరిన నేపథ్యంలో దానికి ఎన్నికల అధికారులు అంగీకరించారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ బూత్ నెంబర్ 157, 28వ పోలింగ్ బూత్ ల్లో అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్ధులకు భిన్నమైన పోలింగ్ నమోదు అయ్యింది. 28 వ బూత్‌లో వైయస్‌ఆర్‌సీపీ పార్లమెంట్ అభ్యర్ధికి 472 ఓట్లు వస్తే, అసెంబ్లీ అభ్యర్థికి కేవలం 1 ఓటు మాత్రమే వచ్చింది. అలాగే రాష్ట్రంలో నామమాత్రంగా ప్రభావం చూపించే కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ అభ్యర్థికి 1 ఓటు వస్తే, అసెంబ్లీ అభ్యర్థికి 464 ఓట్లు వచ్చాయి. అలాగే టీడీపీకి పార్లమెంట్ అభ్యర్థికి 8 ఓట్లు వస్తే, అసెంబ్లీకి 95 ఓట్లు వచ్చాయి. ఈ ఓటింగ్ సరళిని గమనిస్తేనే అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరడంతో, దీనిపై డేటా తెప్పించుకుని పరిశీలిస్తామని ఈసీ హామీ ఇచ్చింది. ఇటువంటి ఘటనల నేపథ్యంలో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయని వివరించాం. అందుకే రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో అన్ని ఎన్నికలు బ్యాలెట్ విధానంలో జరగాలని సూచించాం. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం అమల్లో ఉంది. యూఎస్, జర్మన్, యూరోప్ దేశాల్లో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయి. కాబట్టి రాబోయే రోజుల్లో ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే , బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు జరగాలనేదే వైయస్‌ఆర్‌సీపీ పార్టీ ఉద్దేశమని వివరించాం. ఇప్పటికే మాజీ ఎంపి బెల్లాన్న చంద్రశేఖర్ తన నియోజకవర్గంలో వీవీప్యాట్‌లను లెక్కించాలని కోర్ట్‌లో కేసు వేశారు. కానీ ఎన్నికల అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించి చేతులు దులుపుకున్నారు. వీవీ ప్యాట్ లను లెక్కించేది లేదని చెబుతున్నారు. కనీసం సీసీ ఫుటేజీ అడిగినా ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. మా మార్గదర్శకాలు ఇలాగే ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు. ఈ అనుమానాలను తొలగించేందుకు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలని కోరామని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు

## కేజీహెచ్ లో ఓపి గేటు వద్ద ఆర్చ్‌ను, 8 ఆర్ ఓ ప్లాంట్ల లను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి




కేజీహెచ్ లో ఓపి గేటు వద్ద ఆర్చ్‌ను, 8 ఆర్ ఓ ప్లాంట్ల లను గురువారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సౌత్ టీడీపీ ఇన్చార్జి సుధాకర్ దేవిస్ ల్యాబ్ జి ఎస్ కోటేశ్వర రావు నిరంతరం ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేస్తున్న దివిస్ ల్యాబ్ వారికి కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యే. కేజీహెచ్ లో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున ఎమ్మెల్యే45 లక్షల వ్యయంతో ముఖద్వారం, కోటి 28 లక్షల వ్యయంతో 8 ఆర్ ఓ ప్లాంట్ లు ప్రారంభంకింగ్ జార్జ్ హాస్పిటల్ లో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ముందుగా కేజీహెచ్ ఆసుపత్రి ప్రధాన ద్వారం దగ్గర స్వాగత ఆర్చి ప్రారంభించారు .అనంతరం దివిస్ ల్యాబ్ తమ కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో కోటి 28 లక్షల నిధులతో 12 యూనిట్లు తో కూడిన 8 సురక్షిత త్రాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించామని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రోగులు వారి సహాయకుల సిబ్బందికి పరిశుభ్రమైన సురక్షితమైన అందించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సురక్షిత మంచినీటి ప్లాంట్ల ఏర్పాటుకు ఆర్చి నిర్మాణానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సౌత్ టీడీపీ ఇంచార్జ్ సుధాకర్ , స్థానిక సూపర్డెంట్ వాణి , స్థానిక కార్పొరేటర్ శ్రీమతి అప్పల రత్నం , మాజీ కార్పొరేటర్ జ్యోతి , శ్రీమతి జనసేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి యజ్ఞశ్రీ , టిడిపి అధ్యక్షులు సీఎం రమణ , కూటమి నేతలు పవన్, పలువురు నాయకులు కార్యకర్తలు , ప్రిన్సిపల్ సంధ్యారాణి ,డిప్యూటీ సూపర్డెంట్ వాసవి లత , పెద్దలు డివి రమణ , బంగారయ్య , పలువురు నేతలు సిబ్బంది పాల్గొన్నారుపాల్గొన్నారు

## జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి: సిఐటియు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




దేశ అభివృద్ధిలో లక్షల మంది డ్రైవర్లు క్లీనర్లు ఆధారపడి పని చేస్తున్నారు డ్రైవర్ల జీవితాలు మాత్రం దినదిన గండంగా ఉన్నాయి. దీనిని నివసిస్తూ 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు అచ్యుతాపురం లో ఉన్న ఆటో ,లారీ, బస్సు డ్రైవర్లతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మండల కన్వీనర్ కే. సోమనాయుడు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు 2014 సంవత్సరంలో వచ్చిన మోడీ ప్రభుత్వం విపరీతంగా డీజిల్ ,ఇన్సూరెన్స్, చలనా చార్జీలు, న్యాయ సన్నిహిత చట్టంలో సెక్షన్ 16 ()1,2) ప్రవేశపెట్టి డ్రైవర్లను బలిచేస్తుంది డ్రైవర్లకు నష్టదాయకమైన ఈ విధానాలు నివసిస్తూ రవాణా రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలు వ్యతిరేకించాలని ఈ నెల 9వ తేదీన జరిగే సమ్మెలో రవాణా రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కరి.నాయుడు, ఆనందు, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు .

## శ్రీకాంతి థియేటర్లో హరిహర వీరమల్లు ట్రైలర్ ప్రదర్శన

**పాల్గొన్న జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్**

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



హరిహర వీరమల్లు ట్రైలర్ శ్రీకాంతి థియేటర్లో అభిమానుల మధ్య చూడటం అద్భుతంగా ఉంది.చాలా రోజుల తర్వాత థియేటర్లో పవన్ కళ్యాణ్ అభిమానులతో ట్రైలర్ చూడడం ఆనందంగా ఉందిపవన్ కళ్యాణ్ అభిమానిగా రాజకీయాల్లోకి రావడం జరిగిందిట్రైలర్ చూస్తే చాలా సంతోషంగా, అద్భుతంగా ఉంది పవన్ కళ్యాణ్ అద్భుతంగా నటించారు, చూస్తుంటే ఈ సినిమా ఆకాశాన్నంటేలా ఉంది24వ తేదీన దేశవ్యాప్తంగా హరిహర వీరమల్లు చిత్రం విడుదలవుతున్న సందర్భంగా ఇదే థియేటర్లో సినిమా అభిమానుల మధ్య చూస్తానుఅద్భుతమైన సినిమాని ప్రేక్షకులు చూసి తప్పకుండా ఎంజాయ్ చేస్తారుపవన్ కళ్యాణ్ రానున్న సినిమాలు కూడా సూపర్ డూపర్ హిట్ గా నిలవడం ఖాయం అన్నారు

## ఎమ్ వి వి ఎస్ మూర్తి సేవలు మరువలేనివి

### టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ ఎం వి వి ఎస్ మూర్తి జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎంవివిఎస్ మూర్తి సేవలు మరువలేనివి అని అన్నారు. లోక్ సభ సభ్యులు గా టిడిపి నేతగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసి తద్వారా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండపల్లి అప్పలనాయుడు , భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు , రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, పైలా ముత్యాల నాయుడు , వానపల్లి గాయత్రి ఫణి కుమారి , గణగళ్ళ సత్య , బుడుమూరి గోవింద్ ,పప్పు రాజారావు , ఒమ్మి అప్పలరాజు, నాగోతి శివాజీ, విజయనగరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం హయంలోనే రాష్ట్రంలో సుపరిపాలన

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ తూర్పు నియోజకవర్గంలో 18 వార్డు పరిధిలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం ఎం వి పి కాలనీ సెక్టార్ – 9 లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు చైర్మన్ ఎం.వీ ప్రణవ్ గోపాల్ పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వ అధికారం లోకి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం హయంలోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది ఐన నేపథ్యంలో పరిపాలన జరుగుతున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు... అందుతున్న సంక్షేమ పథకాలు కోసం ప్రజల అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కార్పొరేటర్ గొలగాని మంగవేణి, నాయకులు పోలారావు, రవి కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు త్రాగు నీటి విడుదల

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు

తాడిపూడి గ్రామంలో గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించి పంపు నంబర్–1 ను మంత్రి నిమ్మల రామా నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి , ఏలూరు జిల్లాలలోని 14 మండలా ల్లోనీ 130 గ్రామాల్లో స్వయం ప్రవాహం ద్వారా మొదటి దశలో లక్షా 38 వేల ఎకరాల, రెండవ దశలో 68,600 ఎకరాల ఆయ కట్టు కు సాగు నీరు అందనుందనీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు.తూర్పు గోదావరి జిల్లా తాడిపూడిలో ఎత్తిపోతల పథకంలోని పంపు ను ప్రారంభించడం ద్వారా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం సాయంత్రం సాగు నీటిని విడుదల చేశారు. తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని 8 పంపుల ద్వారా గోదావరిలోని నీటిని ఎత్తి తాడిపూడి కాలువ లో పోస్తారు. తద్వారా ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,57,000 ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్ సీజన్ లో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో 5,40,000 జనాభాకు త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రతిపాదించినట్లు తెలియ చేశారు.అంతకుముందు తాడిపూడి ఎత్తిపోతల పథకం పంపు ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నీటి విడుదల కార్యక్రమంలో భాగంగా మంత్రి గోదావరి మాతకు పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు. అనంతరం మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని పంపు నంబర్–1 ను ప్రారంబించి నీటిని విడుదల చేశారు. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు కలిగించే ఈ ప్రాజెక్టు, తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా కూడా కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా తూర్పు గోదావరి,ఏలూరు జిల్లాలోని 14 మండలాల్లోని 139 గ్రామాలకు తాగునీటి సరఫరా మెరుగవుతుందని, తద్వారా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్యాకేజీ 4 కింద సబ్ లిఫ్ట్ 1 నుంచి 4 పంపులలో 1 నుంచి 3 పంపుల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. సబ్ లిఫ్ట్ 5 ద్వారా దేవరపల్లి మండలం పరిధిలో నిర్మించి, పాక్షికంగా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి రామా నాయుడు తెలియ చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యంలో 2,06,600 ఎకరాలకు గాను తూర్పు గోదావరి జిల్లాలో 1,01,785 లకి గాను 97,433 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం అందుబాటులోనికి తీసుకుని వొచ్చిన తర్వాత 2006 నుంచి 2024 వరకు 51.402 టి ఎమ్ సి నీటి వినియోగం చెయ్యడం జరిగిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, సూపరిండెంట్ ఇంజనీర్ సుగుణాకర్ రావు, ఏపీ సాగునీటి సంఘాల ప్రాజెక్టుల అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జల వనరుల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి నీటి విడుదల - మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే నిదర్శనమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఆయన నీటిని విడుదల చేశారు. పవిత్ర గోదావరి నదికి పూజలు నిర్వహించి మోటారు స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ పురుషోత్త పట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. పుష్కర కాలువ ఆయకట్టు



తుని వరకు ఉందని తెలిపారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం స్థాపిత సామర్థ్యం 3,500 క్యూసెక్కులు కాగా పుష్కర కాలువ సామర్థ్యం మేరకు 1400 క్యూసెక్కులను విడుదల చేయనున్నారం. భవిష్యత్తులో పూర్తి స్థాయిలో నీటి విడుదల చేసే క్రమంలో రాష్ట్రంలో అన్ని జలనరుల ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణా విషయంలో నిర్లక్ష్యం వైఖరి వలన రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం చెయ్యలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్వహణకు, ఎత్తిపోతల పథకాల వార్షిక నిర్వహణకు తాము ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బత్తుల బల రామకృష్ణ, జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ ఈ బి. ఏసుబాబు, ఎస్. ఈ.(హెడ్ వర్క్స్) రెడ్డి రామచంద్ర రావు, ఈ. ఈ. పి వి ఎస్ ఎస్ రంగారావు, డి. ఈ. సిహెచ్. కోటేశ్వరరావు, ఏఈఈ లు వినోద్, సుమంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు

### పనితీరుపై సర్వే నేపథ్యంలో పరిపూర్ణత కలిగిన పనితీరు చూడాల్సి ఉంటుంది..... తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, పథకాలు అమలు లో ప్రభుత్వ శాఖలు పని తీరుపై సర్వే నేపథ్యంలో పరిపూర్ణత కలిగిన పనితీరు చూపాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.గురువారం సాయంత్రం వర్చువల్ గా జిల్లా కలెక్టర్లు,ఇతర అధికారులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జేసి ఎస్.చిన్న రాముడు, డిఆర్వో టి. సీతారామ మూర్తి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి–4 , సానుకూల పరిపూర్ణత సర్వే ప, మహిళా స్వయం శక్తి సంఘాలకు వార్షిక క్రెడిట్, జీవనోపాధి కల్పన ప్రణాళికలు , శిక్షణ రుణ ప్రణాళిక, పోషన్ ట్రాకర్ మరియు బాల సంజీవని లబ్దిదారుల పేషియల్ అథంటికేషన్, కంప్రెస్సడ్ బయోగ్యాస్ ప్లాంట్లు ప్రాజెక్టు,సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ సంబంధిత అంశాలు,రుతుపవన సన్నాహక చర్యలు అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లు,ఆయా శాఖల కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహస్తున్నారు. అన్నా




క్యాంటీన్ నిర్వహణ విషయంలో, శానిటేషన్, సమయ పాలన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పోషణ్ ట్రాకర్ మొబైల్ యాప్ లో అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవల నిత్య గణాంకాలను నమోదు చేయలని, తద్వారా వాటి పనితీరు పర్యవేక్షణ సులభతరం చేస్తుందనీ కలెక్టర్ తెలిపారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యం మరియు పోషణ స్థితిని , పోషణ ఆహారం, వ్యాక్సినేషన్, ఆరోగ్య తనిఖీల సేవలను పర్యవేక్షించడం ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లా లో అమలు చేస్తున్న డాష్‌బోర్డ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు మరియు సేవల అమలును రియల్ టైమ్ విధానంపై నివేదిక అందచేయాలని ఆదేశించారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అబద్ధపు మోసాలతో అధికారం లోకి వచ్చారు...

### ఏమి చేయాలో తెలియక మతి పోయి మాట్లాడుతున్నారు... కూటమి ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకతని వెల్లడిస్తున్నారు..ప్రజలు సమయం కోసం వేచి ఉన్నారు... సుపరిపాలన పై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఫైర్...

ప్రజా భూమి ప్రతినిధి మండపేట

రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం అబద్ధపు వాదనలు, అమలు కాని హామీ లు ఇచ్చి మోసాలతో కూటమి నాయకులు అధికారం లోకి వచ్చారనీ మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, అధికార పార్టీ ఎమ్మెల్యేమతి పోయి మాట్లాడుతున్నారనీ మండిపడ్డారు. తమకు కళ్ళు లేవని విమర్శిస్తున్నారని వారికి మతి చేడిందని ఎద్దేవా చేశారు. సుపరిపాలన కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతున్న వారి వెనకొచ్చే టిడిపి, కూటమి క్యాడర్ ను అడిగితే కూటమి వ్యతిరేకత ఎంతుందో చెబుతారన్నారు. ఈ అబద్ధపు కూటమి మెడలు వంచేందుకు ప్రజలు సమయం కోసంవేచి ఉన్నారనీ చెప్పారు. వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. పథకాలు అమలు చేశామని చెబుతున్న వారు ఒక్కసారి గుండెలపై చేయ వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు జాయింట్ గా సంతకాలు చేసి అధికారం లో వస్తె చేకూరే లబ్ధి కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారని పేర్కొన్నారు.యాప్ లో నమోదు చేసి ఓటీపీ తీసుకొని డబ్బు వచ్చేస్తుందని చెప్పారన్నారు. పేదవాడీ బలహీనత ను ఆసరా గా తీసుకుని అధికారం లోకి వచ్చారని విమర్శించారు. 50ఏళ్ల కే పింఛను ఇస్తారని



చెప్పారని ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రజలు కూటమి తీరుపై ఏమనుకుంటున్నారో సర్వే నిర్వహించుకోవాలని హితవు పలికారు. ఎక్కడ చూసినా దౌర్జన్యం,దోపిడి తప్పితే వేరే లేదన్నారు. ప్రశ్నిస్తే వారి గొంతు నొక్కేలా కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎవరైనా రాజ్యాంగం పై ప్రమాణం చేసి పరిపాలన చేస్తారని దీనికి భిన్నంగా చంద్రబాబు వైసిపి వారికి ఏమి చేయను, వారిని దగ్గరికి రావద్దంటున్నారని ఇటువంటి ముఖ్య మంత్రి నీ ఎక్కడ చూడలేదన్నారు.జగన్ కులం, మతం, పార్టీ అనే బేధం లేకుండా సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏడాది లక్ష 64 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. జగన్ ఐదేళ్లలో 3.60 లక్షల కోట్లు అప్పు చేస్తే ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకుని పోయారని దుష్ప్రచారం చేశారని పేర్కొన్నారు. 14 ఏళ్లు ముఖ్య మంత్రి గా పనిచేసిన చంద్రబాబు కు ఆర్థిక పరిస్థితి తెలియదా అంటూ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలిచ్చే సమయం లో ఈ ఆర్థిక స్తితి తెలియదా ఎందుకు అమలు కాని హామీలు ఇచ్చి ఇపుడు చేతులు ఎత్తేశారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయం లో తగిన రీతి లో బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యదర్శి కర్రీ పాపారాయుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపుశ్రీనివాసరావుమున్సిపల్ కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ కపిలేశ్వరం ఎంపిటిసి గొల్లపల్లి సోనియా, నియోజకవర్గ ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు యర్రగుంట అయ్యప్ప, మేడిశెట్టి దుర్గారావు, కట్టా మురళీ పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం

### ఏపీ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.



ప్రజాభూమి బుట్టాయగూడెం.

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉపాధి కల్పన దిశగా సుపరిపాలనతో దూసుకుపోతుందని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్, ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని అంతర్వేదిగూడెంలో గురువారం "సుపరిపాలన తొలిఅడుగు" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు. ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. దీపం పథకం ద్వార అందిస్తున్న ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లతో కుటుంబాలలో ఆనందం నిండుతుందన్నారు. 16,347 డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో నియామకాలు, అదేవిధంగా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను ఆర్ధికంగా అభివృద్ధిగా చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు.త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సొంబాబు,గద్దె అబ్బులు, కుందుల శ్రీను, ఆంద్రు శ్యామ్ కుమార్, కొమరం మల్లేశ్వరరావు, పూసం ముక్కామ్మ, తాతి దుర్గ, పూసం మంగరాజు, బట్ట ముత్యాలరావు, బాబురావు, కంగాల రామమ్మా, మనెల్లి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెకానిక్స్ డే వేడుకలు



ప్రజాభూమి, కామవరపుకోట

స్థానిక శ్రీ వీరభద్ర టు వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెకానిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ద్విచక్ర వాహన రూపకర్త గాడ్లిప్ డైమ్లెర్ జన్మదినాన్ని ప్రపంచ మెకానిక్స్ డే గా గుర్తించటం గర్వంగా ఉందని అధ్యక్ష కార్యదర్శులు తమ్మిశెట్టి రమేష్, కొక్కొండ శ్రీను పేర్కొన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులంతా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులంతా ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తప్పనిసరిగా ప్రతినెలా మొదటి తారీఖున జరిగే నెలవారి సమావేశానికి హాజరు కావాలన్నారు.

## రేఖపల్లి పిహెచ్సి వారి ఉచిత వైద్యశిబిరం



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

వడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రేఖపల్లి పిహెచ్సి వారి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరంనీ గురువారం వైద్య సిబ్బంది నిర్వహించారు. కురుస్తున్న వర్షాలకు వచ్చేటటు వంటి వ్యాధులుకు ముందస్తుగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాను సారం ప్రజలకు ఇబ్బంది లేకుండా వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రతి పంచాయతీ, గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారని, వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బృందం కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

జులై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి. రమణ పిలుపునిచ్చారు. మండలంలోని కోట రామచంద్రపురం జిసిసి హమాలీల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది.ఈసమావేశంలో ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ప్రచురించిన దేశ కార్మిక వర్గానికి వ్యతిరేకమైన కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వివరిస్తూ ప్రచురించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవి రమణ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మికుల వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కార్మిక వర్గానికి కనీస వేతనం ఇరువై అరువేల రూపాయలు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలన్నారు. ప్రమాద మరణానికి రూ .10లక్షలు సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. హమాలి, ఆటో, మోటార్ తదితర కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికుల వేతనాన్ని రోజుకు ఆరు వందలు చేయాలని అన్నారు. కేంద్రం తీసుకు వస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, తదితర డిమాండ్లతో జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని,ఈ సమ్మేకు ఉద్యోగ కార్మిక రైతులు మొత్తం అన్నివర్గాలు సంపూర్ణ మద్దతు తెలియజేసి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తుల రాజేష్, కొర్స కిశోర్, కొవ్వాసు సాయి, కొర్స రవి, దేవరపల్లి రాజు, మడకం రాజేష్ కుమార్, పూనెం ప్రసాద్, అనిల్ కుమార్, పి. రమణ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి

### ఏవో సుధా మాధురి

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలంలో గల పలు విత్తన షాపులలో పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిణి నాగం సుధా మాధురి విత్తన డీలర్లు ప్రభుత్వం ఆదేశానుసారంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని,షాపులో ఉన్న విత్తనాలు లాస్ట్ నెంబర్ వారీగా మొలక శాతం కట్టిన తర్వాత 85 శాతం కన్నా ఎక్కువ మొలకశాతం ఉన్న నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని తెలియజేశారు.విత్తనాలతో పాటుగా షాపు నందు ధరలు పట్టిక తప్పనిసరిగా ఉంచాలి.రైతుకు విత్తనం కొనుగోలు రసీదు ఇవ్వాలని తెలియజేశారు.రైతులు విత్తన శుద్ధి చేసిన తర్వాత మాత్రమే నాటుకోవడం వలన విత్తన ద్వారా వచ్చే తెగులును నివారించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని పత్రిక ప్రకటన ద్వారా రైతులకు తెలియజేశారు.





## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం

### ప్రధాన రహదారుల అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారించాం : ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, రానున్న రోజుల్లో దశలవారీగా అభివృద్ధి ప్రణాళికలను మరింత సమర్ధవంతంగా అమలు చేస్తామని ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం గురువారం రెండో రోజు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 1వ డివిజన్ లో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానికులు, కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే బడేటి చంటి కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు డివిజన్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరణ ఇచ్చారు. సంబంధిత కరపత్రాలను పంపిణీ చేసి, స్థానికుల అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు.

ప్రజలు ప్రస్తావించిన డ్రైనేజీ, అంతర్గత రహదారుల సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి వాటికి తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతంలో ఎన్నడూ చూడని విధంగా పాలనను ప్రజల మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత దృష్టితో ఎలా పరిపాలన సాగించాలో ప్రజలకు చూపిస్తున్నారు" అని అన్నారు. కార్యక్రమంలో ఏలూరు ఎఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రాపవుట్స్ ను పాఠశాలల్లో చేర్పించాలి..బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్చడమే లక్ష్యం..

### స్టూడెంట్ ఎన్రోల్మెంట్ నూరు శాతం పూర్తి చేసేందుకు విస్తృత అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

జిల్లాలో 6 నుండి 14 ఏళ్లలోపు పిల్లలందరూ విధిగా పాఠశాలలకు వెళ్లేటట్లు చూడాల్సిన బాధ్యత తల్లితండ్రుల తోపాటు ఉపాధ్యాయులు,అధికారులపై కూడా ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నేను బడికి పోతా కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి అవగాహన పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాపవుట్స్ ను పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమంలో భాగంగా సర్వశిక్షా ఆధ్వర్యంలో ప్రచురించిన నేను బడికి పోతా అవగాహన కార్యక్రమం గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో స్టూడెంట్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం నూరు శాతం పూర్తి చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.బడిఈడు పిల్లలు, బడిమానివేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించేందుకు గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత కమిటీలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని రానున్న 15 రోజులపాటు నిర్వహించే నేను బడికి పోతా అవగాహన కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. తక్షణమే రెండు రోజులపాటు అన్ని పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో విద్యా ప్రాముఖ్యతను, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి పిల్లలను బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాపవుట్స్ లో మొదటి 10 మండలాలను గుర్తించి అక్కడ వాటిని ఆయా జిల్లా అధికారులు దత్తత తీసుకొని డ్రాపవుట్స్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించినపుడే లక్ష్యాలు సాధించగలమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బడిఈడు పిల్లలు విధిగా పాఠశాలల్లో ఉండాలనే లక్ష్యంగా అందరూ కలిసి సమిష్టిగా కృషిచేయాలన్నారు. డ్రాపవుట్స్ కు సంబంధించి సమాచారం ఇచ్చేందుకు 9533399981 నెంబరుతో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. నేను బడికి పోతా కార్యక్రమం కింద డ్రాపవుట్స్ రహిత జిల్లాగా ఉంచేందుకు జిల్లాస్థాయిలో కమిటీతోపాటు డివిజన్ స్థాయిలో ఆర్డిఓ చైర్మన్ గా, డిప్యూటీ డిఇఓ కన్వీనర్, డిల్ డిఓ, సిడిపివోలు సభ్యులుగా ఉంటారు. అదే విధంగా మండల స్థాయిలో యంపిడివో చైర్మన్ గా ఎంఇఓ కన్వీనర్ గా తహశీల్దారు, అంగన్వాడీ సూపర్ వైజర్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్, పంచాయితీ కార్యదర్శి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, ఎస్ హెచ్ జి మెంబర్, పేరెంట్స్ సభ్యులుగా ఉంటారు. గ్రామ, వార్డు స్థాయి ఎన్రోల్మెంట్ కమిటీలో వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కన్వీనర్ గా అంగన్వాడీ కార్యకర్త, ఆశా, ఎఎన్ఎం, విఆర్ఓ, స్కూల్ హెడ్ మాస్టార్లు సభ్యులుగా ఉంటారు. ఈ ఎన్రోల్మెంట్ కమిటీలు నూరుశాతం ఎన్రోల్మెంట్ కు, జీరో డ్రాపవుట్స్, డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాల నిర్వహణకు బాధ్యత వహిస్తాయి.సమావేశంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ , సమగ్రశిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ పంకజ్ కుమార్, సిపివో వాసుదేవరావు, డిఎంహెచ్ఓ ఆర్. మాలిని, సోషల్ వెల్ఫేర్ జెడి వై. విశ్వమోహన్ రెడ్డి, ఉప కార్మిక కమీషనరు పి. శ్రీనివాసరావు, డిపివో కె. అనురాధ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్.ఎస్. కృపావరం, విద్యా, ఐటిడిఏ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "పేద ప్రజల సంక్షేమం అనేది ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియ

### - కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందిస్తున్నాం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి



ప్రజాభూమి ఏలూరుప్రతినిధి

"సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం కే.కన్నాపురం, తాళ్ల గోకవరం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే కి స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అడుగడుగున పూల జల్లులతో మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ప్రభుత్వాలు మారిన ప్రజల సంక్షేమం మాత్రం ఆగకూడదు అని, వైసిపి పాలనలో అసమర్థులు, చేతకాని వ్యక్తులు అధికారంలోకి రావడం వల్ల దెందులూరు నియోజకవర్గంలో ఎన్నో పేద కుటుంబాలు తమ ఇంటి నిర్మాణ బిల్లులు పడక ఇబ్బందులు పాలయ్యారు అని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో 2014 నుంచి 19 మధ్యలో మంజూరైన పేదల ఇంటి నిర్మాణ బిల్లులతో పాటు 2019- 24 మధ్య లోని వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన పేదల ఇళ్లకు సైతం సకాలంలో బిల్లులు చెల్లిస్తూ కూటమి ప్రభుత్వంలో వారికి కూడా అండగా నిలుస్తున్నామని అన్నారు. ఇదే పేద ప్రజలకు ప్రభుత్వాలు అందించే సుపరిపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే తెలియజేశారు. సంక్షేమ పథకాల అమలును పరిశీలిస్తే కేవలం ఒక్క తాళ్ల గోకవరం గ్రామంలోనే తల్లికి వందనం ద్వారా రూ. 33 లక్షల రూపాయలు తల్లులకు అందించడం జరిగిందని, అదేవిధంగా ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు సంబంధించినటువంటి లబ్ధిని కూడా కలిపితే వెరసి మొత్తం దాదాపు 40 లక్షల రూపాయలు కేవలం తాళ్ల గోకవరం గ్రామంలోని తల్లులకు అందించడం జరుగుతుందని, ఇది ఎంతో శుభ పరిణామమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రోడ్లను పలు డ్రెయిన్ల పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్వరమే వాటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామ సీత పెదవేగి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి రాంప్రసాద్, సురేష్ బాబు సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్టు అడ్మినిష్టేటర్ను కలిసిన టిడిపి శ్రేణులు.



ప్రజాభూమి, వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులగామారే కుకునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రజల సమస్యలు పరిష్కరించాలని గురువారం ధవలేశ్వరంలోని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, స్పెషల్ కలెక్టర్ భూ సేకరణ సరళవందనను కలసి సమస్యలను సవివరంగా విన్నవించిన వేలేరుపాడు, కుక్కునూరు మండల మండలాల టిడిపి శ్రేణులు. ఇ రు మండలాల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, ములిసేట్టి నాగు ల ఆధ్వర్యంలో ప్రధాన నాయకులు ధవలేశ్వరంలో వారి వారి చాంబర్లలో నిర్వాసితులు ప్రధానంగా ఎదుర్కొంటున్న ఆర్ అండ్ ఆర్, భూ సేకరణ కు సంబంధించిన సమస్యలను వివరించడంతోపాటు వినతి పత్రం లు సమర్పించడం జరిగింది. ముఖ్యంగా గతంలో రాజకీయ దురుద్దేశాలతో ఎంతోమంది అర్హులను ,అనర్హులుగా పేర్కొనడంతో, వారంతా ఆందోళనలకు గురికావడం అందరికీ తెలిసిందే, ఈ విధంగా రెండు మండలాల్లో దరిదాపు 4,000 మంది ని నాన్ రెసిడెన్స్ పేరుతో తొలగించారని, వారంతా స్థానికులేనని, అధికారులకు ఇరుమండలాల అధ్యక్షులు వివరించడం జరిగింది. ఇదే కాక గత పాలకులు హయాంలో అధికారులు వరదలకు మునిగిపోయే గ్రామాలను 45 కంటూర్లో చేర్చి ,అసలు వరద దరిదాపులకు రాని గ్రామాలకు ప్యాకేజీలు వర్తింప చేశారని ,ఈ విధంగా సైతం ప్రతి ఏటా ముంపును గురి అయ్యే వారికి తీరని అన్యాయం జరిగిందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. భూములు కోల్పోయిన వారికి పునరావాసంలో గృహాలు ఒకచోట, భూములు మరొక చోట కల్పించడం విడ్డూరంగా ఉందని, ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపి భూములు ఉన్నచోటే పునరావాసాలు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. చిన్నపాటి వరదకు ముంపుకు గురయ్యే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామాల పేర్లతో సహా అధికారులకు విన్నవించి వీరందరిని 41 కాంటూరులో కలిపి ప్యాకేజీ అందించి పునర్వాసాలకు తరలించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఈ విధంగా నిర్వాసితులు ఎదుర్కొనే సమస్యలను దరిదాపు రెండు గంటలసేపు అధికారులకు సవివరంగా వివరించటంతో స్పందించిన వారు ,త్వరలో ఈ సమస్యలను అన్నింటిని పరిష్కరించే దిశగా పని చేయనున్నట్లు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు చందా కనకారావు, జాగర్లమూడి శ్రీకాంత్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొంది నాగేశ్వరరావు, గుర్రం ఉదయ్, నరుకుల సత్యనారాయణ, చుంచు సత్యనారాయణ తదితరులంతా ఉన్నారు.

## కోట రైల్వే స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి, సామర్లకోట,

జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గురువారం సామర్లకోట రైల్వే స్టేషన్ ను సందర్శించి తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర గవర్నర్ శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా కాకినాడ విచ్చేస్తున్న సందర్భంగా వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో గవర్నర్ సామర్లకోట రైల్వే స్టేషన్లో దిగి కాకినాడ వెళ్ళనున్న సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లపై ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. ఆర్పిఎఫ్, సిఆర్పి ఎస్సైలు సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ లోని ప్లాట్ఫారాలు, స్టేషన్ ఆవరణ, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే పోలీసులతో గవర్నర్ భద్రత విషయాలపై ఆయన చర్చించి పలు సూచనలు అందజేశారు. ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్, పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు, సిఐ లు కృష్ణ భగవాన్, విజయ శంకర్, ఎస్సైలు రాజు, మూర్తి, స్టేషన్ చీఫ్ బుకింగ్ అధికారి చైతన్య, ఆర్పీఎఫ్, జిఆర్పీ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



నిరుపేదలు పేదలు కష్టాల్లో ఉంటే చాలు ఆయన గుండె చలించికిపోయి సాయం చేయడానికి ముందుకు వస్తారు. అయినవారే కష్టాల్లో ఉంటే నాకెందుకు అనే ఈరోజుల్లో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,వైసీపీ పార్టీ నరసాపురం పార్లమెంట్ పరిశీలికులు ముదునూరి మురళీ కృష్ణంరాజు బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తూ అండగా నిలబడుతున్నాడు. అందులో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం పెద్దమల్లాపురం గ్రామానికి చెందిన పలకా నరసింహమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి దైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దమల్లాపురం సర్పంచ్ గుండు బెంచుబాబు,నాగలక్ష్మి,బవురువాక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ, నాయకులు పసగొడుగుల నాగేశ్వరరావు, తుంపాటి అజ్జమ్మ,మసారు కృష్ణ,హనికి లక్ష్మణరావు,జలుమూరు శ్రీను,తుంపాటి దేవుడు రాజు,జడం గణేష్,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పట్టణంలో ప్రపంచ మెకానిక్ డే పురస్కరించుకొని ఘనంగా బైక్ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ప్రపంచ మెకానిక్ డే ది పిఠాపురం మోటార్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ రి.నెం. 398/2007 ఆధ్వర్యంలో మెకానిక్ సోదరులు అందరిలో కలిసి అత్యంత ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ప్రపంచ మోటార్ మెకానిక్ డే ది పిఠాపురం మోటార్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు టి. మధుబాబు మాట్లాడుతూ ప్రపంచ మోటార్ మెకానిక్ సోదాలు డే సందర్భంగా అందరూ కలిసి ఐకమత్యంతో బైక్ ర్యాలీ నిర్వహించామని, మాకు ఎంతో తోడ్పాటునిస్తున్న మా యూనియన్ పెద్దలకు మరియు మా తోటి మోటార్ మెకానిక్ సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.మా సమస్యలు రాష్ట్ర కమిటీకి తెలపడం జరిగిందని అలాగే పిఠాపురం శాసనసభ్యులు మరియు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు మరియు అధికారులకు తెలుపామని దీనిపై సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి.లక్షణరావు,జిల్లా సెక్రటరీ ఎస్.కె. యాసిన్,ముఖ్య సలహాదారుపి.అప్పన్న,ముఖ్య సలహాదారులు పి.నాగేశ్వరరావుసెక్రటరీ గాది దొరబాబు, మూడు మండలాల మెకానిక్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలను గుర్తించి పరిపాలన అందించడమే సుపరి పరిపాలన.




ప్రజాభూమి గండేపల్లి.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలన చేపట్టి సంవత్సరం గడిచింది. ఈ సంవత్సర కాలంలో ప్రజలను మెప్పించే దిశలో సుపరి పరిపాలన ప్రజలకు అందించామని క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్ అన్నారు. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో వసంత్ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాలు అనుసరించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .ప్రజల ఇంటి వద్దకు వెళ్లి చేసిన అభివృద్ధి సంక్షేమ పనులు తెలియజేస్తూ ప్రజలకు వివరించి సమస్యలను తెలుసుకుని ఇంకా మరిన్ని సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఇంటింటికి వెళ్లి ప్రజలతో ముచ్చటించి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ శీలమతుల వీరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పటికీ అనుభవజ్ఞుడైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిస్థితులు చక్కదిద్ది అటు అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షీలామతుల వీరబాబు, కొండ్రు అప్పలరాజు, పాలచర్ల సత్యనారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, కంటిపూడి సత్యనారాయణ, ఉండవల్లి బులి వీర్రాజు, దాసరి ధన, వాసు, తదితరులు పాల్గొన్నారు..

## రౌతులపూడి మండలం వెటర్నరీ డాక్టర్ గా పదవి చేపట్టిన డాక్టర్ కే రామ్మోహన్

ప్రజాభూమి రౌతులపూడి




రౌతులపూడి మండలం మొలగలపూడి లో ఉన్న పశువుల ఆసుపత్రికి బదిలీపై వచ్చిన డాక్టర్ కె రామ్మోహన్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పశువులకు ఏర్పడే ఎటువంటి రోగాల కైనా తాను ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తానన్నారు. ప్రజా సేవకు తాను ముఖ్యమైన పాత్ర పోషిస్తానని మండలంలో ఉన్న రైతులు తమ పశువులకు సంబంధించిన రోగాలకు తన వద్దకు తీసుకువస్తే వాటి జబ్బును నయం చేసేందుకు విశేషంగా కృషి చేస్తానని రామ్మోహన్ తెలిపారు.

## ప్రజా సేవకు ఎన్డీఏ కూటమి ఎప్పుడు కట్టుబడి ఉంటుంది

### ప్రజలకు అందుబాటులో తాను ఎప్పుడు ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తాను

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుకుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తానని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఉపాధి హామీ పథకం కార్యాలయాన్ని ఎమ్మెల్యేగా సత్య ప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొని గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని అన్నారు. పేదల పాలిట వరంగా మారిన ఉపాధి హామీ పథకం ప్రజలంతా సద్వినియోగపరచుకోవాలని హామీ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాలయంను ఎన్ డి ఏ కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ప్రారంభించారు. ఈ కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి సాంకేతిక సేవలు వినియోగించు కోవడం ద్వారా ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది వేగవంతం గా నాణ్యమైన సేవలు అందించడానికి ఉపయోగ పడుతుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చిన్న ఏలూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్నిదిగ్విజయంగా నిర్వహించిన కూటమి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం ఏలూరులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కర పత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలికులు మెట్ల రమణబాబు, మీసాల రాజు ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారు ఏలూరు గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు కూటం ప్రభుత్వం చేసిన వాళ్లు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రహదారి అభివృద్ధి పథకాలు తిమ్మరాజు చెరువు, సుబ్బారాయుడు సాగర్ చంద్రబాబు నాయుడు సాగర్ పంపా ప్రాజెక్ట్ లకు చెందిన పంట కాలువలలో ఏర్పడ్డ చెత్తను తొలగించి ఆఖరి ఆయకొట్టువరకు రైతాంగానికి వచ్చే ఖరీఫ్ సీజన్లో సాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని, దివ్యాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పెన్షన్లను పెంచి వారికి ప్రతి నెల ఒకటో తేదీ కల్లా అందేటట్లుగా కృషి చేస్తున్నామన్నారు ఇంకా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే నాలుగేళ్లలో పూర్తి చేసేందుకు కోటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ప్రజలకు వివరించారు. చిన్న పెద్ద కులం గోత్రం పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేసేందుకు తామంతా పాటుపడు తున్నామని ప్రజలకు ఈ సందర్భంగా వారంతా వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మనిషిలో పరివర్తన ద్వారానే సమాజంలో మార్పు తీసుకొని తీసుకు రాగలం..

### మిషన్ వాత్సల్య పేరిట మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు.

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




మండల కేంద్రమైన ఏలేశ్వరం లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ చట్టాలపై "మిషన్ వాత్సల్య" పేరిట నిర్వహించిన గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన ఉయ్యాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయమును ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని, బాలల బంగారు భవిష్యత్తు కోసం సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వారి కర్తవ్యాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్ని చట్టాలున్నా, ఎన్ని న్యాయస్థానాలు ఉన్నా మనిషిలో పరివర్తన ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఎమ్మెల్యే అన్నారు. బాలల వికాసం కోసం,అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని , వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా వారి వికాసానికి తోడ్పాటు అందించవలసిన ఆవశ్యకత అధికారుల పైన , సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని ఎమ్మెల్యే అన్నారు. బాల్య వివాహాలు, బాలల అమ్మకం, బాలల శ్రమదోపిడి, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై లోతైన అధ్యయనం ద్వారానే వ్యవస్థలో మార్పులు తీసుకు రాగలమని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏలేశ్వరం మండలం అభివృద్ధికి జిల్లా అధికారులు ప్రజాప్రతితులు కృషి చేయరా...

### మండలంలో పలు సమస్యలపై ఏకరువు పెట్టిన జెడ్పిటిసి సభ్యురాలు

### జిల్లా పరిషత్ సమావేశంలో చర్చించిన

### ఏలేశ్వరం జడ్పిటిసి నీరుకొండ రామకుమారి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి సత్యనారాయణ పలు అంశాలపై అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఏజెన్సీ ముఖద్వారం అయినా ఏలేశ్వరం మండలానికి అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల రాజువొమ్మంగి, కొయ్యూరు వై రామవరం తదితర ప్రాంతాల నుండి గిరిజనులు గిరిజన ఇతరులు ఏలేశ్వరం మండల కేంద్రానికి వచ్చి వారి యొక్క అవసరాలకు సంబంధించిన వస్తువులు కొనుగోలు చేసుకుని జీవనం సాగిస్తున్నారని గత పది సంవత్సరాల నుండి జడ్డంగి అన్నవరం ఏలేశ్వరం మధ్య ఉన్న పది కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నల్ల కంకర క్వారీల నుండి వచ్చే అధిక బరువైన లారీల వల్ల చింద్రమై శిధిలావస్థకు చేరుకుంది ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని దీనితో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఏజెన్సీ ప్రాంతాల నుండి రోగులను తీసుకువచ్చేందుకు చాలా అవస్థలకు గురవుతున్నారని రాజకుమారి తన గలాన్ని విప్పి మాట్లాడారు. యుద్ధ ప్రాతిపదికన ఆ ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రైతులకు ఉపయోగపడు హార్టికల్చర్ కలెక్షన్ సెంటర్ పనులు పూర్తయి సంవత్సరం గడిచినా, సంబంధిత అధికారులు నిర్లక్ష్యతో ఇంకా ప్రారంభం కాలేదని ఆమె ఆరోపించారు. హార్టికల్చర్ కలెక్షన్స్ సెంటర్ తాలూకా బిల్లు జాప్యంపై రాజకుమారి సభకు జిల్లా కలెక్టర్ కి తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్ షన్మోహన్ బదులిస్తూ ఈ శుక్రవారం లోపు బిల్లు ప్రక్రియ పూర్తి చేస్తామని ఆమె ఇచ్చారని తెలిపారు. మండలంలో ఉన్న పలు సమస్యలను కూడా తాను జడ్పీటీసీ సభ్యురాలుగా ప్రజాప్రతిని ముందు వివరించినట్లు ఆమె గురువారం తెలిపారు. ఏలేశ్వరం మండలాభివృద్ధికి అనేక సమస్యల్లో ఉన్న ఈ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లా అధికారులకు ప్రజాప్రతినిధులకు ఏలేశ్వరం జడ్పిటిసి సభ్యురాలు నీరుకొండ రాజకుమారి సత్యనారాయణ వివరించారు.

## గుర్తు తెలియని కారు ఢీకొని చెప్పుల షాపు యజమాని గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ మృతి.

### బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీస్

### వివరాలు వెల్లడించిన ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



గుర్తుతెలియని నల్లని కారు ఢీకొని ఏలేశ్వరం లోని ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా ఉన్న చెప్పులు షాపు యజమాని మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున జరిగినట్లు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు గురువారం తెలిపారు. ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డ కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ (44) స్థానిక మెయిన్ రోడ్ లో చెప్పులు షాపు నడుపుతున్నాడు. షాపు రిపేరు నిమిత్తం నల్ల కంకర లారీ రావడంతో బుధవారం తెల్లవారుజామున సుమారు రెండున్నర మూడు గంటల ప్రాంతంలో చరవాణి ద్వారా వచ్చిన సమాచారం మేరకు చంద్రశేఖర్ ఇంటి నుండి బయటకు వచ్చి ఆర్ అండ్ బి రహదారిపై వర్షపు నీరు చేరుకోవడంతో గొడుగుతో వెళుతున్న అతన్ని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. చంద్రశేఖర్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన వెల్లడించారు. మృతునికి భార్య దివ్య, 12 సంవత్సరాల కుమారుడు, 10 సంవత్సరాల కుమార్తె ఉన్నారు.

చంద్రశేఖర్ ఆకస్మిక మృతితో మెయిన్ రోడ్ లోని దుకాణాలు బుధవారం మూసివేసి సంతాపం తెలిపారు. ఏలేశ్వరం ఎస్సై ఎన్. రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై ఎస్సై పలు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో పాల్గొన్న కారు వివరాలకై ఏలేశ్వరంలోని నగర పంచాయతీ పరిధిలో అన్ని రూట్లలో ఉన్న సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు తెలిపారు. అతి త్వరలో ముద్దాయిన అరెస్టు చేసి కార్లు స్వాధీనం చేసుకుంటామని ఆ కారు తాలూకు వివరాలు కొన్ని తమ వద్ద దొరికాయాన్ని ఆయన గురువారం వెల్లడించారు.

## ఎర్రవరం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కోళ్ల వ్యాన్ డ్రైవర్ కి తీవ్ర గాయాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామం వద్ద జాతీయ రహదారి–16 పై గురువారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ కు తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామం వద్ద జాతీయ రహదారి–16 పై ముందుగా వెళుతున్న లారీకి అడ్డుగా మేకల మంద రావడంతో లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. లారీ వెనుకనే వస్తున్న కోళ్ల లోడు ఐసర్ వ్యాన్ డ్రైవర్ ఊహించని పరిణామానికి సడన్ బ్రేక్ వేసినా ఆగని వ్యాన్ ఆ ఆగిన లారీని వెనుక నుంచి బలం గా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇంతలో అటుగా వస్తున్న టిడిపికాకినాడ జిల్లా అధ్యక్షుడు యువ నాయకుడు జ్యోతుల నవీన్ 108 కు ఫోన్ చేసి గాయపడ్డ డ్రైవర్ను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ సుమారు గంటపాటు స్తంభించిపోవడంతో, రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది.



## తొండవరం గ్రామంలో సుపరిపాలన ప్రచార కార్యక్రమంలో ఎంపీ హరీష్ మాధుర్




ప్రజాభూమి అమలాపురం

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచార కార్యక్రమంలో గురువారం అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు.పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,నియోజకవర్గ కో కన్వీనర్ మోకా ఆనందసాగర్ లతో కలసి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి చేసారు. ఈ సందర్భంగా హరీష్ ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గాని,అభివృద్ధిలో కానీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మరియు ప్రజలు ఏమైనా సలహాలు ఇస్తే తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుసుకోవడం కోసమే కార్యక్రమ ఉద్దేశం అని అన్నారు.జగన్ అమ్మఒడి ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలుఉంటే అంత మందికి తల్లికి వందనం చెల్లించామన్నారు.హామీల అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేశామన్నారు.కేంద్ర ప్రభుత్వం వేసే డబ్బులతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యంకూడా కల్పిస్తున్నామన్నారు.సంక్షేమాన్ని అభివృద్ధినిసమపాలల్లో ప్రజలకు అందిస్తామని ఎంపీ హరీష్ తెలిపారు.

## మస్కట్‌లో చిక్కుకున్న మహిళను స్వదేశానికి తెచ్చేందుకు ఏర్పాటు

### డిఆర్ఓ బిఎల్ ఎన్ రాజకుమారి



ప్రజాభూమి, అమలాపురం

మస్కట్ లో చిక్కుకున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని విలస గ్రామానికి చెందిన సవరపు రామలక్ష్మిని స్వదేశానికి తీసుకురావాలన్న విన్నపంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు స్పందించారు.సవరపు రామలక్ష్మి మస్కట్లో చిక్కు కుని అధికారులు, ప్రజాప్రతినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసుకు రావాలంటూ విలపిస్తూ ఓ వీడియో వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసింది. పశ్చిమగోదా వరి జిల్లాకు చెందిన ఓ ఏజెం ట్ ఈ ఏడాది మార్చి నెలలో ఉపాధి నిమిత్తం రామలక్ష్మిని మస్కట్ పంపాడు. అక్కడ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇంటి యజమానులు తిండి సక్రమంగా పెట్టకుండా చిత్రహింసలకు గురిచేస్తు న్నట్లు వాపోయింది. మస్కట్లో అక్కడి భారత రాయబార కార్యాలయం వద్దకు వెళ్లినాఎవరూస్పందిం చలేదని, అధికారులు ప్రజాప్ర తినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసురావాలని వేడుకుంది. దీనిపై పోలీసుల కు ఫిర్యాదు చేసినట్లు ఆమె కుమారుడు సతీష్ తెలిపాడు. ఈ అంశంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు తక్షణమే స్పందించి భారత రాయబారం కార్యాలయం నుండి రెండు రోజులలో ఇండి యాకు తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి మరియు డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి వెల్లడించారు.

## అయినవిల్లి ఫోక్సు కేసులో నిందితునికి 15 సంవత్సరాల జైలు శిక్ష

ప్రజాభూమి అమలాపురం

అమలాపురం సమీపంలోని సిరిపల్లి గ్రామానికి చెందిన మైనర్ వికలాంగ బాలికను గర్భవతి చేసి మొఖం చాటేసిన నిందితునికి కాకినాడ ఫోక్సో కోర్ట్ న్యాయమూర్తి కే శ్రీదేవి 15 ఏళ్ల జైలు శిక్ష 11000 జరిమానా విధించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భీమరాజు తెలిపారు. అయినవిల్లి మండలం తోత్తరమూడి గ్రామానికి చెందిన వనచర్ల సురేష్ బాబు. అమలాపురం ఏఎస్ఎన్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న మైనర్ బాలికను మాయ మాటలతో మోసగించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి. అమలాపురం పట్టణం గణపతి లాడ్జిలు లో నాలుగు సార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులతో కలిసి అయినవిల్లి పోలీస్ స్టేషన్ లో 2018 జూలై 8 వతేదీన ఫిర్యాదు చేసిందన్నారు. అప్పటి ఎస్సై షేక్ జానీ భాషా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా ఏడేళ్లుగా కేసు విచారణ సాగిందన్నారు. గురువారం కాకినాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి కే శ్రీదేవి నిందితునికి 15 సంవత్సరాలు జైలు శిక్ష 11వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రభుత్వ తరపు న్యాయవాదులుగా కే వెంకటరత్నం బాబు పి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులపై. మహిళలపై వికలాంగులపై ఇటువంటి అగత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అప్పటి ఎస్సై షేక్ జానీ భాషని. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణను. అప్పటి డిఎస్పి మస్రూమ్ భాషను ఎస్పీ అభినందించారు.

## నగరంలో హైస్కూలును తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లానగరంలో గల హై స్కూల్స్ని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా గురువారం అకస్మికంగా తనిఖీ చేసారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేసారు. ఉపాధ్యాయులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో పాటు ఆయన భోజనం చేసి విద్యార్థులను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించు కునేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు అలాగే ఈనెల 10వ తేదీ మెగా పేరెంట్స్ డే ను నిర్వహించేందుకు కార్యచరణ చేపట్టామని ఉపాధ్యాయులందరు ఈ కార్యక్రమం విజయవంత మయ్యేందుకు కృషి చేయాలన్నారు.

## కోనసీమ జిల్లాలో వైయస్సార్సీపి నియోజకవర్గ పరిశీలకులను నియమించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 7 నియోజకవర్గాలకు ఏడుగురు పరిశీలకులను నియమించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఈ సమావేశం లో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క పరిశీలకులను నియమించి వారి విధివిధానాలను క్లుప్తంగా తెలియజేసిన చిర్ల జగ్గిరెడ్డి నియామకాలు చేశారు. మండపేట నియోజకవర్గానికి పరిశీలకులుగా కటకంశెట్టి ఆదిత్య ని, రామచంద్రపురం నియోజకవర్గానికి పరిశీలకులుగా కుడిపూడి శ్రీనివాసరావు ని, ముమ్మిడివరం నియోజకవర్గానికి పరిశీలకులుగా మాత మురళి ని, అమలాపురం నియోజకవర్గం పరిశీలకులుగా పేరి శ్రీనివాస కామేశ్వరరావు ని, పి గన్నవరం నియోజకవర్గానికి పరిశీలకులుగా పెన్మత్స చిన్న భద్ర రాజు ని, రాజోలు నియోజకవర్గానికి పరిశీలకులుగా వంటేద్దు వెంకన్న నాయుడు ని , కొత్తపేట నియోజకవర్గానికి పరిశీలకులుగా సిరిపురపు శ్రీనివాసరావు ని నియమించడం జరిగింది.



## స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రతీ కుటుంబాన్ని బాంగారు కుటుంబంగా దిద్దాలి

### కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

ప్రగతికి దారి పి4 అనిస్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్య%శీ%గా ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా దిద్దాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారుల ను ఆదేశించారు . గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ వివిధ జిల్లాల కలెక్ట ర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి 4, పాజిటివ్ ప్రజా సంతృప్తి స్థాయిలు, వార్షిక సూక్ష్మ రుణ ప్రణాళికల ద్వారా జీవనో పాదులు మెరుగు దల, పీఎం సూర్యఘర్ రుతుపవనాల మూలం గా సంభవించే వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధత చర్యలు అంశాల పురోగ తిపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూపథక రూపకల్పన చేసి తద్వా రా 10 శాతం ఉన్నత మైన ఆదర్శమైన మార్గ దర్శకుల కుటుంబాల నుంచి సమా జంలో దిగువున ఉన్న 20 శాతం నుండి బంగారు కుటుం బాల అభ్యున్నతికి పి 4 ద్వారా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.

ధనికు లు పేద కుటుంబా లను దత్తత తీసుకొని జీవనశైలిని మార్చి ఆర్థిక పరిపుష్టికి పాటు పడాలన్నారు. పి 4 పేదరిక నిర్మూలన విధివి ధానాలపై ముందుకు వెళు తున్నామ న్నారు. 2029 సంవత్సరం వాటికి పేదరికం పూర్తిగా నిర్మూ లించటమే ప్రధాన లక్ష్య మన్నారు. ప్రజల్ని అస్తిగా భావించి వారికి మెరుగైన భవిష్యత్తు కోసం పాటుప డాలని సూచించారు మూడు దశల్లో పేద కుటుం బాలకు అండగా నిలిచి పేదరికం లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. పేదలు అంచెలంచెలుగా ఎదిగిన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. ప్రభుత్వ, ప్రజలు దాతలు భాగస్వా మ్యంతో చేపట్టిన పి 4 పథకం పట్ల నియోజ కవర్గ జిల్లాస్థా యిలో ఏర్పాటు చేసే విజన్ యూనిట్ కార్యకలాపాల పై ప్రజాప్రతినిధులతో ముందుగా సమావేశాలు నిర్వహించా లన్నారు. నియోజ క స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిర్వహణ తీరులో పురోగతి సాధిం చి మెరుగైన ఫలితాలు రాబట్టాలన్నారు పురపా లక గ్రామాలలో పారి శుద్ధ్య సేవలను ఆశించిన స్థాయిలో మెరుగుపరచా లన్నారు అవగాహన కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం మెరుగుదల తో పాటుగా మహిళలపై లైంగిక వేధింపులు తగ్గిం చేలా విస్తృత అవ గాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. వార్షిక రుణ ప్రణాళిక సూక్ష్మ రుణ ప్రణాళికల ద్వారా స్వ యం సహాయ సంఘాలు, మహిళా రైతు ఉత్పత్తిదా రుల సంఘాల ద్వారా వివిధ పథకాల ద్వారా రాయితీలతో ప్రోత్సహిం చి జీవనోపాదులు పెంపుదలకు కృషిచేస్తూ మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తూ ఆదాయ వనరులు ఒనగూరే విధ%శీ%గా పక్కాగా చర్యలు చేపట్టాలన్నారు. కోస్తా తీరం వెంబడి సము ద్రపు నాచు, ఆక్వా పరిశ్రమల ఏర్పాటుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ ఆహార ఉత్పత్తుల పరిశ్ర మలను రాయితీలతో నెలకొల్పే దిశగా పరిశ్రమ లు జిల్లా లీడ్ బ్యాం కు అధికారులు సమన్వ యంతో పాటుపడాలన్నారు అదేవిధంగా మహిళా పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించి ఈ కామర్స్ వంటి విధానాలు ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు. రుతుప వనాలు సమీపించినందున గోదావరి తీరం వెంబడి ఉన్న 20 మండలాలలో వివిధ శాఖలవారీగా వరదలు ఎదుర్కొనేందు కు తక్షణ సహాయ చర్యలు, ప్రాణ ఆస్తి నష్టాలను పూర్తిగా నివారించేందుకు స్థానికంగా ఒక రాష్ట్ర విపత్తుల స్పందన దళం ఏర్పాటుకు చర్యలు తీసు కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిశాంతి, డిఆర్ఓ రాజకుమారి, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ రైల్వే లైనుకు మార్గం సుగమం : ఎం పి గంటి హరీష్ మాధుర్

ప్రజాభూమి అమలాపురం




భూసేకరణ ప్రక్రియపై విధించిన స్టే ఉత్తర్వులను హైకోర్టు తొలగించడం తో రైల్వే లైన్ పనులకు అడ్డంకులు తొలగాయని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్ అన్నారు.హైకోర్టు ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్టు ఆయన తెలిపారు. కోటిపల్లి–నర్సాపురం రైల్వే లైను మార్గం పూర్తిచేయడానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటి తొలగతుండటంతో కోనసీమ రైల్వే లైన్ మార్గం సుగమం కానుందన్నారు. ఈ పక్రియను సవాలు చేస్తూ దాఖలైన కేసులలో హైకోర్టు ఉత్తర్వులను వెలువరించిందన్నారు. భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన కేసులపై హైకోర్టులో విచారణ జరిగిందన్నారు..ప్రభుత్వం తరుపున సమర్పించిన వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భూసేకరణ ప్రక్రియపై ఉన్న స్టే ఉత్తర్వులను ఎత్తివేసిందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రైల్వే ప్రాజెక్టు భూసేకరణ పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు . ఈ తీర్పుతో రైల్వే పనుల ప్రక్రియ తిరిగి త్వరిగతిన చేపట్టేలా కృషి చేస్తామన్నారు.రైతులు నష్ట పోకుండా వారికి న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. హైకోర్టు తీర్పుతో కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఎన్నో ఏళు గా కోనసీమ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

## సాతి సర్వే ద్వారా ఆధార్ కార్డు లేకుండా ఉన్న అనాధ పిల్లలను గుర్తించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి రాజమహేంద్ర వరం ఆధార్ ట్రాకింగ్ మరియు సమగ్ర చేరికకు ప్రాప్యత కోసం సర్వే సాథీ కమిటీ సభ్యులు తో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు మరియు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ఉన్న ఇతర సాథీ - 2 సభ్యులు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ సాతి సర్వే ద్వారా ఆధార్ కార్డ్ లేకుండా ఉన్న అనాథ పిల్లలును ఎంతమందిని గుర్తించారు , వారి వివరాలను అడిగి తెలుసు కున్నారు. గుర్తించిన పిల్లలకు ఆధార్ కార్డ్ నమోదు చేయడానికి కావలిసిన ధృవపత్రాల ను ఏ విధంగా సమకూర్చాలి, ఆ ధృవ పత్రాల కోసం సంబంధిత శాఖల ను ఏ విధంగా సంప్రదించాలి వంటి విషయాలు గురించి సమీక్ష సందర్భంగా వివరించారు.ఈ ప్రక్రియ లో ఎటువంటి సందహేలు ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలియజేస్తూ, తదుపరి కార్యచరణ గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో రాజమహేంద్రవరం అర్బన్, రాజమహేంద్రవరం రూరల్ గోకవరం, రాజానగరం తహశీల్దార్లు, ఐ.సి. డి. ఎస్ డిపార్ట్మెంట్ అధికారులు , విద్య , వైద్య శాఖ, ఎన్.జి.ఓ లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య సిబ్బందికి సి పి ఆర్ పై శిక్షణ

### ఆపద సమయంలో సిపిఆర్ ద్వారా ప్రాణాలను రక్షించ గలం - డా. సౌభాగ్య లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం సారంగధర మెట్ట లో పని చేయుచున్న సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలకు హృదయ ఊ పి రి తి త్తు ల పునరుజ్జీవనము - సిపి ఆర్ (కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్ ఫేస్ 1) పై శిక్షణ కార్యక్రమము రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగము అధిపతి. డా. బి శ్రీనివాస్ నాయక్ పర్యవేక్షణలో అందించుట జరిగినది. బేసిక్ లైఫ్ సపోర్ట్ లో భాగముగా సీపీఆర్ శిక్షణ అందరికీ చేరాలన్న ముఖ్య ఉద్దేశముతో డా. బి.సౌభాగ్య లక్ష్మీ ప్రిన్సిపాల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ వారి దిశా నిర్దేశములకు లోబడి , కమ్యూనిటీ మెడిసిన్ విభాగములో పని చేయుచున్న డా వి. దుర్గా ప్రసాద్ అసోసియేట్ ప్రొఫెసర్ సీ పి ఆర్ ఫేజ్ 1 ఎప్పుడు ఎవరికి ఎలా చేయాలి వివరించి సిపిఆర్ యొక్క ఆవశ్యకతను వివరించటం జరిగినది. దశల వారీగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సిపిఆర్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. డా. దుర్గాప్రసాద్ సి పి ఆర్ శిక్షణ ఇస్తూ సమాజములో దీని అవసరం ఎప్పుడైనా ఎవరికైనా అవసరం కావచ్చును అని , అవసరమైనప్పుడు అవసరమైన వారికి సీపీ ఆర్ అందించి ప్రాణ దాతలు కావచ్చునని , వైద్య ఆరోగ్య సిబ్బందికి ప్రేరణను కలుగచేయ్యాడం కోసం ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సమాజంలో సిపిఆర్ చేసే క్రమంలో శిక్షణ పొందాలని, ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని సౌభాగ్య లక్ష్మి కోరారు. శిక్షణ అనంతరం శిక్షణపొంది నవారిచే చేయించి వారిలో స్ఫూర్తినింపి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూపీహెచ్ సి సారంగధరమెట్ట వైద్యులు డా నీలిమ , కమ్యూనిటీ విభాగపు సహాయ ప్రొఫెసర్ డా సురేంద్ర బాబు, డా. ప్రశాంత్ కుమార్, సీనియర్ రెసిడెంట్, ఎల్ ఎస్ ఎస్, హెల్త్ ఎడ్యుకేటర్ , హెల్త్ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## రహదారిపై గోవుల తరలింపు మీద ప్రత్యేక శ్రద్ధతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి..

### గోవర్ధకమేళాలకు వెళ్లే గోవుల్ని కోటమీ ప్రభుత్వం అదుపు చేయాలి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




గోవుల తరలింపు పై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ వేయాలని గోవధకు కబేళాలకు వెళ్లే గోవులన్నీ ఒరిస్సా నుంచి గోదావరి జిల్లాల నుంచి వెళుతున్నాయని రాజమండ్రిలో ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కొవ్వూరు కి చెందిన గోవు, గౌతమి, గోదావరి అనే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వైకే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గో నిషేధం హైందవ దేవాలయాల పరిరక్షణ డిమాండ్ పేరుతో మాతృ రూపిణి సేవా సంస్థ వ్యవస్థాపకులు అజ్జరపు హరిబాబు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాడు నాలుగో రోజుకు చేరాయి. ఈ దీక్షలకు మద్దతు తెలిపిన వైకే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గోవులతో మానవులకు ఉన్న అనుబంధం తెగిపోయిందని అన్నారు. అందువల్లే అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఒరిస్సా నుంచి కబేళాలకు తరలి వెళ్లే గోవులన్నీ రాజమండ్రి వంతెనల మార్గం నుంచే వెళుతున్నాయన్నారు. రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు కార్యనిర్వహణలో ప్రత్యేక టాక్స్ ఫోర్స్ రాజమండ్రిలో ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి జిల్లాల నుంచి ఒక్క గోవు కూడా కబేళాకు వెళ్లకుండా ఈ టాస్క్ ఫోర్స్ కట్టడి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పెద్దలు దేశిరెడ్డి బలరామ నాయుడు, దూర్వాసుల సత్యనారాయణ, హిందూ చైతన్య వేదిక నాయకులు పట్నాలు సూరిబాబు, వేద పండితులు చెరుకుపల్లి శంకర్, యువజన నాయకులు శ్రీపాద సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ప్రజాసేవయే దైవ సేవ ప్రజల ఆశీస్సులతో జడ్పిటిసి ఎన్నికల్లో బరిలోకి దిగతా: మధుస్వామి

## మండలంలోని ప్రతి పల్లె సమస్యలపై అవగాహన, ప్రజల ఆశీర్వాదంతో సేవా రాజకీయాలకు సిద్ధం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో కోదండరామస్వామి ఆశీస్సులతో ప్రజల సేవయే దైవ సేవగా భావిస్తూ ప్రజల ఆశీస్సులు ఉంటే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు మధుస్వామి తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా, 'ప్రజాసేవే దైవ సేవ' అన్న సంకల్పంతో ముందుకు రావాలని నిర్ణయించు కున్నట్లు చెప్పారు.మండల కేంద్రమైన ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ, తాను 20 సంవత్సరాలు రిపోర్టర్గా పని చేశానని మండలంలోని ప్రతి పల్లె, ప్రతి పల్లెలోని సమస్యలను పూర్తిగా తెలుసుకున్నట్లు తెలిపారు. గతంలో అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని, సమస్యలపై రిపోర్ట్ చేయడమే కాకుండా బాధితుల బాధను అర్థం చేసుకొని వారి పక్షాన నిలిచిన అనుభవం తనకు ఉందన్నారు."బడుగు, బలహీన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాను. ప్రస్తుతం మండలంలో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం తదితర సమస్యలు ఉన్నాయి. వీటిని పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజల మధ్యకు వస్తున్నాను" అని మధుస్వామి తెలిపారు. ప్రజలకు నిజమైన సేవ చేసే వ్యక్తులకు ప్రజలే అండగా నిలుస్తారని నమ్మకం వ్యక్తం చేసిన మధుస్వామి, "జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోదండరామస్వామి ఆశీస్సులతో, ప్రజల సహకారంతో ఎన్నికల్లో బరిలోకి దిగుతాను. గెలిస్తే మండలంలో సమస్యలు పరిష్కరించడానికి, సర్వత్రా సంక్షేమం చేకూర్చడానికి కృషి చేస్తాను. పేదవారి అండగా నిలవడమే నాకు మొదటి కర్తవ్యం" అని స్పష్టం చేశారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో తాను ఏ పార్టీకి అనుకూలంగా పనిచేయలేనని, ఏ నాయకుడి వద్ద తల వంచబోనని, ప్రజలకు ఉపయోగపడే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి పని చేయడమే తన లక్ష్యమని వివరించారు. " ప్రజాసేవే దైవ సేవ, సమస్య పరిష్కారమే లక్ష్యం, అందుకే ప్రజల ఆశీస్సులు కోరుతున్నాను. మార్పు కోరుకునే ప్రతి గుండె చప్పుడుతో పాటు నడవడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని మధుస్వామి పేర్కొన్నారు.

# పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి

## 221 క్వింటా 34 కేజీలు అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న అధికారులు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచి తంగా బియ్యం పంపిణీ చేస్తూ ఉంటే అక్రమార్కు లు వాటిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు, హిమకుంట్ల చెర్లోపల్లె వెళ్లే రహదారిలో అక్రమంగా నిల్వ ఉంచిన పేదల బియ్యాన్ని 221 క్వింటా 34 కేజీలు ప్రభుత్వ చౌకబియ్యాన్ని అధికారులు విజి లెన్స్ సీఐ శివన్న, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీ ల్దార్ సుధీర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేసే ప్రభుత్వ చౌకబియాన్ని అక్రమార్కుల దగ్గర 434 బస్తాల ను పట్టుకున్నామని వార్తలు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ నిలువ గురించి సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు.

# పోలీసుల అదుపులో మహిళ హత్య కేసులో నిందితుడు ?

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణానికి చెందిన హసీనా అనే ఒంటరి మహిళ హత్య కేసు లో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న యువకుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.హసీనా పట్టణం లో ఒక మహిళకు వడ్డీలకు ఇచ్చిన డబ్బు చెల్లించా లని ఆ మహిళను బెదిరించడంతో డబ్బు తీసుకు న్న మహిళ భయపడుతున్న విషయం గమనించిన ఆమె కుమారుడు తన తల్లికి ఏమైనా అవుతుందే మో అని భయంతో హసీనాను హతమార్చినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. హసీనా హత్య అనంతరం బాండు పత్రాలు, బంగారు ఆభరణాలను దగ్ధం చేసినట్లు తెలుస్తుం ది. దగ్ధం చేసిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని, రెండు మూడు రోజులలో విచారణ పూర్తిచేసి నిందితుడిని కోర్టు ముందు హాజరు పరుస్తున్నట్లు సమాచారం.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి కృషి చేస్తున్నట్లు మండల కన్వీనర్ రామముని రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో రామముని రెడ్డి మాట్లాడుతూ ఈనెల 6న జరిగే మెగా జాబ్ మేళా ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, అందుకు కొప్పర్తిలోని ఏఐల్ డిక్సన్ సంస్థ ప్రతినిధులతో బిటెక్ రవి చర్చించి ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. శ్రీ వీరాంజనేయ సర్వీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఇంటర్వ్యూ కొనసాగుతుందని తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి వేంపల్లె నుంచి ఉచిత బస్సు, భోజనం, వైద్య సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపులేటి వీరభద్ర, షేక్ మహమ్మద్, నామా వేమకుమార్, దక్కా రమేష్, శివ, మడక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరి పాలనకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేముల



సుపరి పాలనకు కాంగ్రెస్ పార్టీ చిరునామా అని, వైకాపా, టిడిపి పార్టీలకు సుపరి పాలన అంటే అర్థం కూడా తెలియదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలకు, కార్యక్రమాలకు పేర్లు మార్చి కొన్నిటిని కొనసాగించడం, కొన్నిటిని రద్దు చేయడం తప్ప వైకాపా, టిడిపి ప్రభుత్వాలు కొత్తగా చేసిందేమీ లేదని తులసి రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 25 శాతం, ముస్లిం మైనారిటీలకు 4 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పంట రుణాలు, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ, వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ రుణాలు, సున్నా వడ్డీ రుణాలు, తదితర పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రారంభించి అమలు చేశాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంటు, ఆరోగ్య శ్రీ, 108, 104, బంగారు తల్లి, అమ్మ హస్తం, మీసేవ తదితర పథకాలన్నీ కాంగ్రెస్ పాలనలోనే ప్రారంభమయ్యాయని అన్నారు. కూటమి ఏడాది పాలన లో రాష్ట్రం లో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఒక్క కడప జిల్లా లోనే 49,838 ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా మామిడి రైతులు కొనేవారు లేక, గిట్టుబాటు ధర లభించక లబో దిబో మంటున్నారు. కూటమి కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. ఇదేనా సుపరి పాలన అని తులసి రెడ్డి ప్రశ్నించారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడంలో ప్రతి ఒక్కరికి న్యాయం..

ప్రజాభూమి ఒంటిమిట్ట:




ఒంటిమిట్ట మండల కేంద్రం ఆంధ్ర భద్రాద్రి శ్రీ కోదండ రాముని సన్నిధి నుంచి సుపరిపాలన కార్యక్రమంలో లిటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాజంపేట టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, ప్రముఖ టిడిపి నాయకులు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య, మరియు ఒంటిమిట్ట మండల ప్రతినిధి నల్లగొండు వెంకట సుబ్బారెడ్డి. టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలో గురువారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఒంటిమిట్ట స్థానిక బస్టాండ్ కూడా నుండి గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత ప్రభుత్వ పరిపాలన ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం ఎన్డీఏ కూటమిలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై వారిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మేడా విజయ శేఖర్ రెడ్డి వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలన లో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాయి అన్నారు. తల్లికి వందనం ఊహించిన విధంగా ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉన్నా అందరికీ డబ్బులు పడడంతో వారి కుటుంబాల్లో సంతోషాలు అవధులు దాటాయని అన్నారు. ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం కానుంది అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు పేదరికం లేని రాష్ట్రంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి సీనియర్ నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, కట్ట నారాయణ, విశ్వనాథ్, మోదగల నరసింహులు, షేక్ షఫీ, సత్తార్, దత్తాత్రేయ, ఎంపిటిసి సుంకేసుల భాష, వినోద్ రెడ్డి, మదన్ రెడ్డి, నాగార్జున, దిలీప్, రేవిళ్ల బాలమునయ్య, చౌడయ్య, బిలాల్, రామ్ తుల్లా, మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కుంభకోణాల ప్రభుత్వానికి ముగింపు.... సుపరిపాలనకు తొలి అడుగు ...

## సంక్షేమం అభివృద్ధి రెండిటిని సమానంగా అందిస్తాం

ప్రజా భూమి ఒంటిమిట్ట:




కుంభకోణాల ప్రభుత్వాన్ని మార్చి ప్రజల ఆకాంక్షల ప్రకారం సుపరిపాలనకు తొలి అడుగు వేస్తున్నామని తెలుగుదేశం పార్టీ నేతలు స్పష్టం చేశారు. కడప జిల్లా ఒంటిమిట్టలో నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము సందర్భంగా నేతలు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేడ విజయ శేఖర్రెడ్డి మాట్లాడుతూ.కుంభకోణాల ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గుడ్ బై చెప్పారన్నారు. రాష్ట్రంలో క్రమబద్ధమైన సుపరిపాలనకు తొలి అడుగు వేస్తున్నాం" అని స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి హరి ప్రసాద్ మాట్లాడుతూ..."ప్రజల నిధులను కాపాడుతూ, సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమానంగా అందించే పరిపాలన ఏర్పాటు చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య మాట్లాడుతూ... "వనరులను సమర్థవంతంగా వినియోగించి, రైతులు, కూలీలను ఆర్థికంగా నిలబెట్టే విధానాలను తీసుకువస్తాం" అని చెప్పారు. రాష్ట్ర కల్లుగీత కార్మిక ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ ..."కూటమి ప్రభుత్వం మాత్రమే అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాన్ని నడిపగలదని అన్నారు. డ్వాక్రా మహిళలకు ?28,000 కోట్ల బ్యాంక్ రుణాలు విడుదల, 13% వడ్డీ రహిత రుణాలు ఇవ్వడంతోపాటు, 11 శాతానికి తగ్గించి ?4,500 కోట్ల మినహాయింపు కల్పించబడిందని వివరించారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, సౌరశక్తి ఆధారంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు, కడప, శ్రీకాకుళం, విశాఖ, అనంతపురం జిల్లాలలో 77 పరిశ్రమలు తిరిగి ప్రారంభమయ్యాయి. 8.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించబడి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయ బడినట్లు తెలి పారు. రాష్ట్ర వ్యాప్తంగా కుళాయి ఆధారిత పైపులైన్, నీటి సరఫరా పథకాలు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. టూరిజం ద్వారా ప్రాంత అభివృద్ధికి దోహదం చేసే విధంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సుపరిపాలనలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయం, రవాణా సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు.

ఇలాంటి చర్యల ద్వారా రాష్ట్రం ఆత్మనిర్భర ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్తుందని, ఒంటిమిట్ట నుండి ప్రారంభమైన ఈ తొలి అడుగు రాష్ట్రంలో సుసంపన్నతకు బీజం వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు కట్టా నారాయణ, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు సుబ్బారెడ్డి, మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, బీవీ రమణ, భోగ శంకరయ్య, రఘురాం రెడ్డి, దత్తాత్రేయులు, మదన్, తులసి దిలీప్, రెవిళ్ళ బలమునెయ్య, షఫీ , వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి , తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

## ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళల్లో ఆనందం

## నగిరిగుట్టలో సుపరిపాలనకు తొలి అడుగు రెండవ రోజు

## నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సమీపంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు రెండవ రోజు కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటి పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించా లని అధికారులకు ఆదేశించారు. అనంతమైన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవే ర్చుకుంటూ వస్తుందన్నారు. తల్లికి వందనం పథకం తో మహిళలు ఆనంద పడుతున్నారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల్లో ఆనందం వెల్లువిరు స్తుందన్నారు. తొందరలోనే నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందు బాటులోకి కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ప్రజలలో కూటమిపై అపారమైన నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, మహబూబ్ బాషా, హక్కులు గారి విజయకుమార్ రెడ్డి, కాశీం అలీ, బాబా ఫక్రుద్దీన్, అంబకపల్లి మునయ్య, అక్రమ్ భాష, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన - తొలి అడుగు

## -రాష్ట్ర ఉపాధ్యక్షుడు ,పేర్ల పార్థసాద్ రెడ్డి

ప్రజాభూమి ,వేముల

మండల కేంద్రంలోని ఎస్వీపురం లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంవత్సరకాలంలో చేసిన పనులను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేసి సూపర్ సిక్స్ లో తల్లికి వందనం, పథకం,తల్లుల ఖాతాల్లో వేయడం జరిగింది అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి ,ఆయన సోదర శేషారెడ్డి , టిడిపి నాయకులు ,యూత్ కార్యకర్తలు. పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి సదస్సు కు హిందూపురం మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హర్యానా రాష్ట్రం గురుగావ్ లో జరిగిన జాతీయస్థాయి కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్ ల సదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. రెండు రోజులు పాటు జరిగే సదస్సును లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా ముఖ్యమంత్రి పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల పాత్ర,స్థానిక సంస్థలు బలోపేతానికి ప్రజాప్రతినిధులు అవలంబించాల్సిన విధివిధానాలపై తీసుకోవాల్సిన చర్యలపై సదస్సులో వివరించడం జరుగుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన మేధావులచే వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా స్థానిక సంస్థల ఆదాయ మార్గాలను ఏ విధంగా పెంపొందించుకోవాలి, ప్రజలకు మెరుగైన సేవలను ఎలా అందించాలి అన్న అంశాలపై అవగతం అవుతుందని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంప్..!

ప్రజాభూమి ,చంద్రగిరి:



చంద్రగిరి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో విష జర్వంతో జాస్మిన్ మృతికి స్పందిస్తూ చంద్రగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి కుసుమ డాక్టర్ ఆర్ శిరీష ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు.కాలనీ లోఇంటింటి ఫీవర్ సర్వే చేయడం జరిగింది. కాలనీలో ఎలాంటి ఫీవర్ కేసులులేవనినిర్ధారించారు.ఇంటింటి సర్వేలో భాగంగా ఏంటి లార్వా ఆపరేషన్ చేయడం జరిగింది.డాక్టర్లు ప్రజలకుసూచనలో భాగంగాకాచి చల్లార్చిన నీటిని త్రాగ వలయునని, ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే పాటించ వలయునని, దోమతెరాలువాడవలయునని, పరిసరాల పరిశుభ్రత పాటించ వలయునని, వేడి ఆహారం తీసుకోవాలని,ప్రజలకు ఆరోగ్య విద్య బోధించినారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారిడాక్టర్ వి. బాలకృష్ణ నాయక్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సెల్వియా,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్,ఎస్ ఈ ఓ శివయ్య,ఎం పి హెచ్ ఈ ఓ ఈశ్వరయ్య, రామాంజనే యరెడ్డి, ఎస్.వెంకటమ్మ, వాసుదేవ, శ్యామల, గంగయ్య,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లుపాల్గొన్నారు.

## 11 సంవత్సరాల బిజెపి పాలన భేష్.. నియోజకవర్గ ఇన్చార్జి పి వీ కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజక వర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే దిశలో భాగంగా నేడు మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామంలో బిజెపి అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 11 సంవత్సరాల లో ఎన్నో అభివృద్ధి పనులను చేసిందని అన్నారు. సంక్షేమ పథకాలతో రైతులను ఆదుకునేందుకు బిజెపి పెద్దపీట వేసిందని తెలిపారు. మరో దప ప్రజలు బిజెపికి పట్టం కడితే భారతదేశాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లే దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శేశిరెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి,కాసిం పీరా, పెద్ద రసూల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కార్యక్రమం పనులు పరిశీలించినజనసేన ఇంచార్జ్ ఇమ్మడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నాలుగో తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం పోలేరమ్మతల్లి ఆలయ సమీపంలో బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్న సభా వేదికను, అధికారులు నాయకులతో కలిసి, పరిశీలిస్తున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పరిశీలించడం జరిగింది

## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

### -టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుంబిగిద్దామని టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరో ధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విద్యార్థులతో కలిసి టిడిపి నాయకులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు బానిసలు కావడం వల్ల ఓవైపు శారీరక ఇబ్బందులతో పాటు మరోవైపు మానసికంగా కూడా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలు ఉపయోగించే వారిలో వికృత చేష్టలు ఉంటాయని, అలాంటి వ్యక్తుల కదలికలపై కుటుంబ సభ్యులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాంటి వ్యక్తుల కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వారిని అక్కడికి పంపితే సకాలంలో మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ఎక్కువగా మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి బానిసలు కాకుండా స్వతంత్రంగా విజయం వైపు పరుగులు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి గంగులయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, టిడిపి నాయకులు మంగేష్, ఆనంద్, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, దుర్గా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం..!





ప్రజా భూమి,చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు.ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికితీసుకువస్తారు ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

### - కదిరి ఆర్టీసీ డిపోలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - డిపో ప్రచార కార్యదర్శి హరికుమార్ పిలుపు

ప్రజాభూమి, కదిరి (శ్రీ సత్య సాయి జిల్లా)

ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 4, 5వ తేదీల్లో రెండు రోజులపాటు ఏపీఎస్ ఆర్టీసీ కదిరి డిపో ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని డిపో ప్రచార కార్యదర్శి హరికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ధర్నా కార్యక్రమం ఏపీపీ టీడీ కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే.దివాకర్, ఎం. కొండారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సి. నబి రసూల్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జివైపి.రావు, కుంచపు శ్రీనివాసులు, సి వి పి ఆర్ఎస్.రెడ్డి, పి. శంకరప్ప, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఆర్టీసీ సంస్థలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాల చేపడుతున్నట్టు హరికుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే ముందు కొత్త బస్సులు కొనుగోలుతో పాటు, అవసరమైన సిబ్బంది నియామకాలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన బోడె రామచంద్ర యాదవ్, సుగుణమ్మ

ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలుమంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు శ్రీ కిరాత వారాహీ దేవి మంత్ర హెూమాలు నిర్వహించారు. గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్లి చైర్ పర్సన్ సుగుణమ్మ పీఠాన్ని సందర్శించి దేవతలకు మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పరమ పూజ స్వామి వారి మరియు పూజ మాతాజీ వారి ఆశీస్సులు పొందారు.బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ శ్రీ పాతాళ శ్వేత



వారాహీ దేవికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరమపూజ్య శ్రీ స్వామివారి, పూజ్య శ్రీ మాతాజీ వారి ఆశీస్సులు పొందారు. పీఠ ప్రధాన కార్య నిర్వహణాధికారి వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పీఠ ప్రసాదాలను అందించారుసాయంత్రం కళాకారులచే గాన కచేరి,



జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు.ఏడవ రోజు దేశ విదేశాల నుండి సుమారు 10.000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## కమ్మపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజాభూమి, రామచంద్రపురం

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చినబాబు అన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని )సూచనల గురువారం రెండవ రోజు కమ్మపల్లి పంచాయతీలో కూటమి ప్రభుత్వం ఎడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏడాది పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను సాధించిన విజయాలను వివరించడం జరిగింది . నియోజకవర్గంలో శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) మండలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. మండలంలో మూడు కోట్ల 50 లక్షలతో గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. గుడ్డోడు కనుమ రోడ్డును మూడున్నర కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించడం జరిగింది మండలంలోని మహిళలకు 10 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగింది. రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. రాయలచెరువు కట్టపై బస్సు షెల్టర్, ఫిష్ మార్కెట్ నిర్మించడం జరిగిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, నాయకులు చేకూరి జనార్దన్ చౌదరి, నీలకంఠ చౌదరి, ఉమాపతి నాయుడు, ఆర్ గిరి నాయుడు, కే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, ఎల్ సురేందర్ నాయుడు, కే మధుసూదన్ రెడ్డి, కే ముని రామిరెడ్డి, కే ధనంజయ రెడ్డి, ఢిల్లీ నాథ్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం అభివృద్ధి పై స్పష్టమైన వైఖరి వెల్లడించాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు.సయ్యద్ జావీద్ అన్వర్

ప్రజాభూమి మార్కాపురం

.వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం లో దశాబ్దాల కాలం నుండి అనేకసమస్యలు వెంటాడుతున్నాయని,ఈ ప్రాంత ప్రజలను ప్రభుత్వాలు కేవలం రాజకీయాల కోసమే వాడుకుంటున్నారే! తప్ప వారి అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పాటు అందించడం లేదని, దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన నేపథ్యంలో ఈ ప్రాంత అభివృద్ధి పై స్పష్టమైన వైఖరి తెలపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ గురువారం న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ మార్కాపురం అలుగు రోడ్డు నుండి ఒంగోలు కు వెళ్ళు వై జంక్షన్ రహదారి,తర్లుపాడు కు వెళ్ళు రోడ్లు పూర్తిగా గుంతల మయం అయి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా,అధికారులు,నాయకులు రోడ్డు వేసిన పాపాన పోలేదని తెలిపారు..ఈ రోడ్ల పై మీరు ప్రయాణిస్తే ఆ రోడ్లు వేయడానికి మోక్షం అయినా కలుగుతుందనితెలిపారు..మార్కాపురం నుంచి జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లాలంటే వంద కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందని తెలిపారు..ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం కేంద్రం గా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందని తెలిపారు.ప్రముఖ పుణ్య క్షేత్రము



శ్రీశైలం వెళ్ళుటకు మార్కాపురం నుండి రైల్వే కనెక్టివిటీ ట్రాక్,ప్రయాణికుల సౌకర్యార్థం మార్కాపురం రైల్వే స్టేషన్ ను స్మార్ట్ రైల్వే స్టేషను గా గుర్తించి నిధులు విడుదల చేయాలనీ కోరారు.దొనకొండ యందు విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణాలు సులభతరం అవుతాయని తెలిపారు.పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసే విధంగా చొరవ చూపి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని విడుదల చేయాలన్నారు..వైద్య పరంగా వెనుక పడిన పశ్చిమ ప్రకాశం కొరకు మార్కాపురం కేంద్రంగా ఉన్న మెడికల్ కాలేజీని తక్షణమే!పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు..విద్య పరంగా మార్కాపురం కేంద్రంగా ప్రభుత్వ కళాశాల,యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందన్నారులక్ష జనాభా గల మార్కాపురం లోని మున్సిపాలిటీ నీ ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చెయ్యాలని కోరారు..చెరువు కట్ట పై రోడ్లను వెడల్పు చేసి డివైడర్ల ను సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చెయ్యాలని కోరారు..ఈ సమస్యలన్ని పరిష్కారం పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన వైఖరి వెల్లడించి పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సయ్యద్ జావీద్ అన్వర్ డిమాండ్ చేశారు

## నిరుపేద కుటుంబానికి జీవన ఉపాధికి తోపుడు బండి పంపిణీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణం లోని రంగనాయకులు, ఓబులమ్మ,అనే నిరుపేద కుటుంబానికి ఆర్థిక పరిస్థితి బాగాలేదని జీవన ఉపాధి కోసం సహకారం కావాలని సోషల్ మీడియా ద్వారా వారు తెలియజేశారు.ఈ సమాచారాన్ని అందుకున్న పుట్టపర్తికి చెందిన సుందరవల్లి, జ్ఞాపకం వారి కుటుంబ సభ్యులు, గోరంట్ల మండలానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీత జగదీశ్వరరావు, సహకారంతో నిరుపేద కుటుంబానికి తోపుడు బండి సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, మాట్లాడుతూ, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కీర్తిశేషులు సుందరవల్లి,మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు.ఈ రోజున కీర్తిశేషులు సుందరవల్లి,వారి జ్ఞాపకార్థంగా ఈ యొక్క కార్యక్రమం చేయడం నిజంగా సంతోషించేదగ్గ విషయం అని



తెలిపారు.రక్త బంధం ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ,ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటివి మరెన్నో నిరుపేద కుటుంబాలకి దాతలు ద్వారా సహకారం అందిస్తామని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో , పోల శ్రీనివాసులు,, ఉదయ్ కుమార్, రామంజి, నాగరాజు, హరికృష్ణ, జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టండి

### జే టి సి. తిరుపతి.. బి. కృష్ణవేణి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణములో నేషనల్ హైవే రోడ్ లో ఇకనుంచి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని జేటిసి. తిరుపతి.బి. కృష్ణవేణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్టీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పలు రికార్డులను వారు పరిశీలించారు. తదుపరి ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను వారు పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తగు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ముమ్ముందు ప్రమాదాలు జరగకుండా నివారణ మార్గాలను అన్వేషించాలని, ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించాలని, ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన సదస్సులను నిర్వహించాలని, నివారణ చర్యలు మాత్రమే ప్రమాదాలను రక్షిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి, ఆర్ టి ఓ సిబ్బంది పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రోటరీ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నిక ఇన్సులేషన్ జిల్లా గవర్నర్ కేశవరెడ్డి, సహాయ గవర్నర్ సుమంత్ నంబూరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులుగా కళ్యాణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ గౌడ్, కోశాధికారిగా విజయ్ కుమార్ లను ప్రకటించారు. అదేవిధంగా ఇన్నర్ వీల్ నూతన కమిటీ జిల్లా ఎడిటర్ గా స్వాతి రెడ్డి, అధ్యక్షురాలుగా శ్రీలక్ష్మి, కార్యదర్శిగా స్వాతి విజయలను ప్రకటించారు. అనంతరం రెండు కమిటీల నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూర రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నూతన కమిటీ ఎన్నుకోవడం, వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో కూడా




కమిటీ సభ్యులు క్లబ్ ఆధ్వర్యంలో సేవలు అందించాలని సభ్యులకు సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677